RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 263, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 28 - డిసెంబర్ - 2025 , వెల రూ.5/-

## కిటకిటలాడుతున్న శబరిమల

శబరిమల అయ్యప్పను ఇప్పటి వరకు 30లక్షల మంది దర్శించుకున్నారన్న అధికారులు



- గత ఏడాదితో పోలిస్తే భక్తుల సంఖ్య సుమారు రెండు లక్షలు తగ్గినట్లు వెల్లడి
- నియంత్రణ చర్యలతో సజావుగా దర్శనాలు సాగుతున్నాయన్న అధికారులు

## జలాంతర్గామిలో ప్రయాణించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

28న కర్ణాటకలోని కర్వార్ హార్బర్ నుంచి ప్రయాణించనున్న రాష్ట్రపతి



- రేపటి నుంచి నాలుగు రోజుల పాటు గోవా, ఝార్ఖండ్, కర్ణాటకలలో పర్యటించనున్న రాష్ట్రపతి
- జలాంతర్గామిలో ప్రయాణిస్తారని తెలిపిన రాష్ట్రపతి భవన్

## ఆ పథకం రద్దు చేసి పేదల కడుపు కొట్టారు: మల్లికార్జున ఖర్గే

ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశం.. హాజరైన సోనియా, రాహుల్, రేవంత్ రెడ్డి



- ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని ఆగ్రహం
- దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని వ్యాఖ్య

# పురపోరు...ఫిబ్రవరిలో..!

ఫిబ్రవరితో గడువు ముగిసిపోనున్న జీహెచ్ఎంసీతో కలిపి మిగతా పట్టణ స్థానిక సంస్థలు





హైదరాబాద్: పంచాయతీ ఎన్నికల ఫలితాలతో ఉత్సాహంగా ఉన్న అధికార పార్టీ అదే ఊపుతో రాష్ట్రంలో అన్ని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతోంది. విద్యార్థులకు పరీక్షల సీజన్ మొదలయ్యేలోపే అంటే ఫిబ్రవరి రెండో వారం నాటికి ఈ ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. జనవరి మూడోవారం నాటికి అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు సూచించినట్లు తెలుస్తోంది. దాంతో కమిషన్ అధికారులు ఇప్పటికే సంబంధించి ఏర్పాట్లు మొదలుపెట్టారు.

జనవరి కల్లా ఓటరు జాబితాలు

రాష్ట్రంలో 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు ఈ ఏడాది జనవరిలోనే గడువు ముగిసింది. అప్పటి నుంచి అవి ప్రత్యేక అధికారుల మిగతా..2లో

- ★ రాష్ట్రంలో జీహెచ్ఎంసీతో కలిపి 8 కార్పొరేషన్లు, 125 మున్సిపాలిటీలు ఉన్నాయి
- ★ జనవరి మూడోవారం నాటికి అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలి
- ★ జీహెచ్ఎంసీతో కలిపి రెండో వారంలో నిర్వహణ






## స్త్రీ శక్తి పథకానికి రూ.800 కోట్లు విడుదల.. ఏపీఎస్ ఆర్టీసీకి భారీ ఊరట


- మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకానికి రూ.800 కోట్లు విడుదల
- 'సూపర్ సిక్స్' హామీ అమలులో భాగంగా నిధుల కేటాయింపు
- ఇప్పటివరకు ఈ పథకానికి మొత్తం రూ.1200 కోట్లు కేటాయింపు
- సంస్థపై ఆర్థిక భారం పడకుండా చూస్తామన్న రవాణా శాఖ మంత్రి

## ఏపీలో వైద్య రంగానికి పీపీపీ మోడల్ అవసరం

వైద్య రంగంలో 'పీపీపీ' వద్దంటున్న వైసీపీ...



- మంత్రి సత్యకుమార్ కు కేంద్రమంత్రి జేపీ నడ్డా కీలక లేఖ
- వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై వైసీపీ ఆందోళనల నడుమ కీలక పరిణామం
- పీపీపీ ప్రాజెక్టులకు 80 శాతం వరకు నిధులు ఇస్తామని కేంద్రం హామీ
- ఆరోగ్య శాఖలో ప్రత్యేక పీపీపీ సెల్ ఏర్పాటు చేయాలని సూచన మిగతా..2లో



## ఈ నెల 29న అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్న కేసీఆర్!

- అసెంబ్లీ సమావేశాల అనంతరం బీఆర్ఎస్ బహిరంగ సభలు
- ముఖ్య నాయకులతో కేసీఆర్ సమావేశం
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల తదుపరి కార్యాచరణపై మంతనాలు

## కేసీఆర్ మీడియా ముందుకు రాగానే కొన్ని జంతువులు మొరుగుతున్నాయి



కేసీఆర్ బయటకు వస్తే కొంతమంది ఆందోళనకు గురవుతున్నారన్న కేటీఆర్

72 ఏళ్ల వయస్సున్న నాయకుడిని పట్టుకుని శాపనార్థాలు పెట్టడం దారుణమని వ్యాఖ్య

రేవంత్ రెడ్డికి ఒక్క భాష మాత్రమే వచ్చని, నాకు మూడు భాషలు వచ్చాయన్న కేటీఆర్

హైదరాబాద్: పార్టీ అధినేత కేసీఆర్ మీడియా ముందుకు రాగానే కొన్ని జంతువులు మొరుగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ బయటకు వస్తే కొంతమంది ఆందోళనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. రెండుసార్లు తెలంగాణకు ముఖ్యమంత్రిగా పనిచేసిన, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన 72 ఏళ్ల నాయకుడిని వ్యక్తిగతంగా దూషించడం బాధాకరమని అన్నారు. ఒకసారి కాలు విరిగినందుకు సంతోషిస్తారు... మిగతా..2లో

# అభ్యంతరాల స్వీకరణ గడువు నేటితో ముగింపు

జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు సమీక్ష



రాష్ట్రవ్యాప్తంగా 927 అభ్యంతరాలు నమోదు

డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ జారీకి సన్నాహాలు

రాష్ట్రంలో 29కి పెరగనున్న మొత్తం జిల్లాల సంఖ్య

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మంత్రులు, ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాల పునర్విభజనపై ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. గత నెల 27న ప్రభుత్వం జిల్లాల ఏర్పాటుపై ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఈ గడువు నేటితో ముగియడంతో, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు వచ్చాయి. ఈ అభ్యంతరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి, తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. సమావేశంలో కొన్ని కీలక ప్రతిపాదనలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా రాజంపేటను కడపలో, రాయచోటిని మదనపల్లె జిల్లాలో, గూడూరును నెల్లూరు జిల్లాలో, పొదిలిని ప్రకాశం జిల్లాలో, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో కలపడం వంటి అంశాలపై కూడా చర్చించారు. అందిన అన్ని అభ్యంతరాలను సమీక్షించిన అనంతరం డిసెంబర్ 31న పునర్విభజనపై తుది నోటిఫికేషన్‌ను విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కాగా, ఇటీవల ప్రకటించిన 3 కొత్త జిల్లాలతో కలిపి రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 29కి చేరనుంది.

## రాజకీయాలు అడ్డం పెట్టుకొని రౌడీయిజం చేస్తున్నారు

- వైకాపా శ్రేణులు ఏం చేసినా.. ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పుని చెప్పడం లేదు
- రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైకాపా నేతలు ఎంతకైనా దిగజారుతున్నారు
- జంతు బలులు చేసి.. ఉన్మాదుల్లా తయారవుతున్నారు



మంగళగిరి: రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైకాపా నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని మంత్రి అనిత విమర్శించారు. జంతు బలులు చేసి.. ఉన్మాదుల్లా తయారవుతున్నారని మండి పడ్డారు. బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరమని, వచ్చే ఎన్నికల్లో మేం గెలిస్తే మీ పరిస్థితి ఇదేనంటూ నినాదాలు ఇవ్వడం మిగతా..2లో

# లోకల్ మార్కెట్లకు గ్రీన్ సిగ్నల్!

రైతులకు రేవంత్ సర్కార్ శుభవార్త..

ఉద్యాన రైతుల కోసం లోకల్ మార్కెట్లు

ఇప్పటికే ఈ ప్రాంతాలలో లోకల్ మార్కెట్ లు సక్సెస్




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రైతులను రాజులను చేయాలని తెలంగాణ ప్రభుత్వం అనేక నిర్ణయాలను తీసుకుంటోంది. రాష్ట్రంలో కూరగాయల రైతుల ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి 50 కిలోమీటర్లకు ఒకటి చొప్పున ముఖ్యంగా ప్రధాన మండల కేంద్రాలలో లోకల్ మార్కెట్ల ఏర్పాటుకు ప్రణాళికలను సిద్ధం చేస్తుంది.

ఉద్యాన రైతుల కోసం లోకల్ మార్కెట్లు

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యాన పంటల వాటా ఏడు శాతం ప్రస్తుతం కొనసాగుతున్న క్రమంలో ప్రతి సంవత్సరం 42.56 లక్షల టన్నుల దిగుబడి వస్తున్నా రైతులకు దానికి ఫలితం ఆశించిన మేర రావడం లేదని గుర్తించిన ప్రభుత్వం దీనికోసం నిర్ణయం తీసుకుంది. విక్రయ వసతులు మిగతా..2లో



## జగన్, కేసీఆర్ ఎప్పుడైనా చర్చలు జరిపారా?: జగ్గారెడ్డి

- జగన్, కేసీఆర్ ఒకరింటికి మరొకరు వెళ్లి విందు భోజనాలు తిన్నారన్న జగ్గారెడ్డి
- ఇరు రాష్ట్రాల సమస్యలపై ఏనాడైనా చర్చలు జరిపారా అని ప్రశ్న
- వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై జగన్ ఎందుకు మాట్లాడటం లేదన్న జగ్గారెడ్డి

# కోడి కత్తులు తయారిదారులపై దాడులు, 200 కోడి కత్తులు స్వాధీనం



నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండలంలోని కామరాజుపేట, కొత్తపల్లి గ్రామాల్లో కోరుకొండ సి.ఐ. ఎస్.వి.వి.ఎస్ మూర్తి ఆధ్వర్యంలో కోడి కత్తులు తయారీదారుల పై దాడులు చేసి కొత్తపల్లి గ్రామానికి చెందిన చేదులూరి వీరబాబు, సూరంపూడి కోటేశ్వర రావు. కామరాజుపేట గ్రామానికి చెందిన వేములూరి నాగేశ్వరరావు అనువారిని అదుపులోనికి తీసుకొని, వారి వద్ద నుండి 200 కోడికత్తులు, కత్తుల తయారీకి ఉపయోగించే రెండు మోటర్ మిషన్ లు, రేకులు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సి.ఐ. ఎస్.వి.వి.ఎస్ మూర్తి తెలిపారు. రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు నివారించుటకు గాను ఈ దాడులు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజలు సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈసంధర్భంగా ఆయన హెచ్చరించారు.ఈ దాడుల్లో గోకవరం ఎస్సై వి.ఎన్.వి. పవన్ కుమార్, ఉమన్ ఎస్సై బి.నాగమణి, సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# నిజామాబాద్ కలెక్టరెట్ వద్ద టి యు డబ్ల్యు జె (హెచ్ -143) నిరసన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 27 నేటి శుభోదయ: రెండు కార్డుల విధానాన్ని రద్దు చేయాలని జీవో 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ టి యు డబ్ల్యు జే హెచ్ -143 యూనియన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ కలెక్టరేట్ లో కలెక్టరెట్ ఏవో ప్రశాంత్ కి జర్నలిస్ట్ సమస్యలతో కూడిన మెమోరాండం అందించారు.నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శాంతియుత పద్ధతిలో నిరసన తెలిపారు.



కొత్త జీవో పేరుతో జర్నలిస్టుల అక్రిడేషన్ లను కోత పెట్టడాన్ని టి యు డబ్ల్యు జె హెచ్ -143 రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆర్.భూపతి తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర ప్రభుత్వం రెండురకాలుగా జర్నలిస్టులను విడదీసి నూతన అక్రిడేషన్ పాలసీ తీసుకురావడం సరి కాదన్నారు.సబ్ ఎడిటర్లకు,వర్కింగ్ జర్నలిస్ట్ లకు అన్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.జీవో సవరణ జరిగే వరకు ఆందోళన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె,టి ఈ ఎం జె యు ప్రతినిధులు రజినీకాంత్,బాల కుమార్,కట్ట సతీష్,ఆనంద్ పాల్,అంజి,సతీష్,సందీప్,తదితరులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసి చెంచులకు దుస్తుల పంపిణీ

## జీవి మాల్ సహకారంతో




వైరా, నేటి శుభోదయ ::: పట్టణీకరణ చెందిన నేటి రోజుల్లో కూడా ఎంతోమంది ఆదివాసి చెంచులు ఎటువంటి కనీస వసతులు సదుపాయాలు లేకుండా, రాత్రి వేళలో క్రూర మృగాలు తిరిగే గ్రామాల్లో నివసిస్తున్నారని అట్టివారికి జీవి మాల్ వారి విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం శ్రీనివాసరావు, సీత సహకారంతో దుస్తులు అందించటం సంతోషదాయకమని లయన్స్ క్లబ్ రీజన్ సెక్రెటరీ, వాసవి క్లబ్ జిల్లా అధికారి, ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. వైరా వారి స్వగృహం నందు శ్రీశైలం పరిసర ప్రాంతమైన నల్లమల్ల అడవుల్లో వివిధ గ్రామాలలో విద్యను అభ్యసిస్తున్న చెంచుల విద్యార్థిని విద్యార్థులకు దుస్తులను పంపే క్రమంలో అక్కడ ఆశ్రమాన్ని నెలకొల్పి చెంచుల అభ్యున్నతికై కృషి చేస్తున్నటువంటి





చెంచుల గురుస్వామి శివరామకృష్ణ స్వామికి సుమారు 47,000 రూపాయల విలువచేసే 150 జతల యూనిఫామ్స్ అందజేస్తూ చేస్తూ ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు ఉపాధ్యాయురాలు బండారు సరిత, ఉపాధ్యాయులు రామన అచ్యుతరావు పాల్గొనగా శివరామకృష్ణ స్వామి మాట్లాడుతూ చెంచుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని శ్రీశైలంలో త్వరలో చెంచుల కోసం ఒక సత్రాన్ని కూడా నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వాలు కూడా సహకరిస్తున్నాయని వివరిస్తూ జీ.వి మాల్ ఖమ్మం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు.

# సాకేతి కృష్ణకు కరాటే లో గోల్డ్ మెడల్



వైరా, నేటి శుభోదయ ::: వైరా కు చెందిన సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్.పెరుమాళ్ళ కృష్ణమూర్తి పద్మావతి మనవడు నీల సతీష్ కుమార్ డాక్టర్.ఆశాజ్యోతి దంపతుల కుమారుడడు చిరంజీవి సాకేత్ కృష్ణ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ల లోజరిగిన కరాటే పోటీలో గోల్డ్ మెడల్ సాధించారు. కరాటే శిక్షణలో గత రెండు సంవత్సరాలుగా శిక్షణ పొందుతూ అనేక పథకాలను అందుకున్నారని ఈ సంవత్సరం కూడా జరిగిన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నిర్వహించిన కరాటే పోటీల్లో పాల్గొనిసాకేత్ కృష్ణ మా మనవడు గోల్డ్ మెడల్ సాధించాడని డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి తెలిపారు కరాటే లో గోల్డ్ మెడలో సాధించడం పట్ల వైరా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణమండపం ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాసరావు కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపెల్లి సత్యంబాబు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు నూకల ప్రసాద్ రావు కొల్లా రాంబాబు వజినేపల్లి చక్రవర్తి . కొణతాలపల్లి సుబ్బారావు పెనుగొండ ఉపేందర్ రావ్ తదితరులు అభినందించారు.

# గురుద్వార్‌లో వీర బాల్ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న

## ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 27 నేటి శుభోదయ: గాజుల్ పేట్ గురుద్వార్‌లో నిర్వహించిన వీర బాల్ దివస్ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ..సిక్కు చరిత్రలో వీర బాల్ దివస్‌కు ఉన్న గొప్ప ప్రాముఖ్యతను తెలిపారు.చిన్న వయసులోనే ధర్మ పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన సాహిబ్జాదాల వీరత్వం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తుందని అన్నారు. వారి త్యాగాలు దేశభక్తి,ధైర్యసాహసాలకు చిరస్మరణీయ ప్రతీకలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగొల్ల లక్ష్మీనారాయణ,మాజీ కార్పొరేటర్ ప్రభాకర్, బిజెపి మండల ప్రెసిడెంట్ బాబీ సింగ్,మఠం పవన్,ముందాడ పవన్,మరావర్ కృష్ణ,గురుద్వార్ నిర్వాహకులు,సిక్కు సంఘ నాయకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# టీడీపీతో పార్టీ కార్యకర్తలది పేగు బంధం

**కార్యకర్తే అధినేత ఇదీ టీడీపీ సిద్దాంతం**
**కార్యకర్తల పిల్లలకు విద్య, ఉపాధి కల్పిస్తున్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం**
**టీడీపీ కార్యకర్తల సంక్షేమానికి రూ. 135 కోట్లు**
**పని చేసిన వారికి పదవులు**
**జెండా మోసిన వారికి జేజేలు**
**టీడీపీ కార్యకర్తల నైతిక స్థైర్యం దెబ్బతీసేలా సోషల్ మీడియాలో సూడో మేధావుల పోస్టింగులు**
**వైసీపీ చిమ్మే విషానికి విరుగుడు మంత్రం మేమే కనిపెడతామంటోన్న కార్యకర్తలు**

అమరావతి, నేటి శుభోదయ ::: అధికారంలో ఉండగా నా వెంట్రుక పీకలేరని మేకపోతు గాంభీర్యం ప్రకటించిన జగన్ మోహన్ రెడ్డి అధికారం కోల్పోయాక కోడి గుడ్డు మీద ఈకలు పీకే పనిని ఆ పార్టీకి చెందిన పిల్ల సైకోలకు అప్పజెప్పినట్టు కన్పిస్తోంది. ఈ సైకోలు, ఇంకొందరు సూడో మేధావులతో కలిసి కట్టుకథలు అల్లే ప్రయత్నం చేస్తున్నారు. న్యూట్రల్ ముసుగులో ఉండి అభూత కల్పనలు సృష్టించి, విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో కార్యకర్తల గురించి లేనిపోని కథనాలు పుట్టిస్తున్నారు. కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా పోస్టింగులు పెడుతున్నారు. ఇలాంటి సూడో సోషల్ మీడియా మేధావులు అర్థం చేసుకోవాల్సింది ఏంటంటే, టీడీపీ కేడర్ బేస్డ్ పార్టీ. ఒక్క తెలుగుదేశానికి తప్ప దేశంలో మరే ఇతర రాజకీయ పార్టీకి ఇలాంటి పేరు లేదు. తెలుగుదేశం పార్టీ ప్రస్థానంలో ఎన్నో అటుపోట్లు, సవాళ్లను ఎదుర్కొంది. ఎలాంటి సంక్షోభ స్థితి నుంచైనా తెలుగుదేశం పార్టీని అవలీలగా గట్టెక్కించింది ఆ పార్టీ కార్యకర్తలే. ఎన్టీఆర్, చంద్రబాబు ఇద్దరూ కార్యకర్తల అభీష్టాన్ని, కార్యకర్తల అభిమతాన్ని పరిగణనలోకి తీసుకుని పార్టీని రన్ చేశారు. ఇప్పుడు లోకేష్ కూడా ఆ దిశగానే కార్యకర్తల సంక్షేమం దిశగా పార్టీని పరుగులు పెట్టిస్తున్నారు. పార్టీ మూలస్థంభాల్లా నిలిచిన కార్యకర్తలకు పార్టీ అధినాయకత్వం కూడా అంతే ప్రాధాన్యత ఇస్తోంది. అందుకే కార్యకర్తలను టార్గెట్ చేసుకుని కొందరు సోషల్ మీడియా సైకోలు పిచ్చి ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల గురించి ఎప్పుడూ ఆలోచన చేస్తుంది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ పని చేస్తూనే ఉంది. అందుకే సంక్షోభాన్ని సైతం, అనేక కష్టాలు, నష్టాలు వచ్చినా ఎదురొడ్డి నిలిచి అధికారంలోకి వచ్చిన పార్టీ తెలుగుదేశం. అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే దూకుడుగా దూసుకొచ్చి మరో దశాబ్ది పాటు అధికారంలో ఉండే విధంగా పునాదులు వేసుకుంది మరి.

# సాంస్కృతిక చైతన్యం, సామాజిక విలువలను పెంపొందించాలి

**ప్రస్తుతం దేశ మౌలిక సంస్కృతిపై దాడి జరుగుతుంది**
**ఇస్కఫ్ కన్వెన్షన్ లో హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్ రావు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: భారతదేశ సంస్కృతి, సామాజిక విలువలను పెంపొందించడానికి మేధావులు, కళాకారులు పాటుపడాలని హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్ రావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టీటీడీసీ హాలులో జరిగిన ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరర్ కోపరేషన్ అండ్ ఫ్రెండ్షిప్ (ఇస్కఫ్)పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా కన్వెన్షన్ ఆయన కడారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి ప్రపంచంలోనే అత్యంత విలువైనదని దానిని పరిరక్షించు కునేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. ఇవన్న మతాలు కులాలు, భాషలు కళలకు భారతదేశం నిలియమన్నారు. సోదర భావం పరస్పర సహకారం భారత సమాజంలో విడదీయరాని బంధమన్నారు. భారత రాజ్యాంగం దేశ సమగ్రతకు సమైక్యతకు కవచమన్నారు. ఇటీవల దేశంలో పెరిగిపోతున్న మతోన్మాద విచ్ఛిన్న శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ ముఖ్య సాంప్రదాయంగా విరిచిందని ప్రస్తుతం మిడిమిడి జ్ఞానంతో కొందరు మా మతమే గొప్ప అంటూ ఇతర మతాలపై దాడులు చేయటం బోధనలు చేయటం దురదృష్టకరమన్నారు. ఒకవైపు పౌరులు మతాల కొరకు కొట్టుకుంటుంటే పాలకులు దేశ సంపదను విదేశాలకు తరలించే పనిలో పడ్డారన్నారు. పరిస్థితి ఇలానే కొనసాగితే భారతదేశంలోని అపారమైన ఖనిజం సంపద ఇతర దేశాలకు తరలి వెళ్లి దేశం క్షేమం లోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. పేదరికం నిర్మూలన చేశామని పాలకులు చెబుతున్నప్పటికిని దేశంలో 80 కోట్ల మంది రేషన్ కార్డులు కలిగి ఉన్నారంటే దీని అర్థం గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. మన దేశ సంపదను సంస్కృతిని కళలను కాపాడాల్సిన బాధ్యత మేధావులపై, కళాకారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు కొండపర్తి శ్రీనివాసరావు, అవ్వ విజయలక్ష్మి, ఐఏఎల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్ ఓరుగంటి శేషగిరిరావు ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు పోటు కళావతి, ప్రజా కళాకారులు పమ్మి రవి, సీనియర్ న్యాయవాది పారుపల్లి అమర్ చంద్, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు బత్తుల నరసింహారావు, మహిళా ప్రాంగణం మాజీ కోఆర్డినేటర్ నాగ సరస్వతి నగర ప్రముఖులు సాధిక్, తెలంగాణ ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి , ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు, ఎస్ టియు రాష్ట్ర నాయకులు వేముల మాధవరావు, కనపర్తి వెంకటేశ్వర్లు ,ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికల రామకృష్ణ, కళాకారులు పాగి వెంకన్న, ఆరంపల సతీష్, జగన్, దాసరి రాము, అలవల నంద, మిమిక్రీ భద్ర, రేలా రే రేలా జాన్, బాబురావు ,లక్ష్మీనారాయణ, గురవయ్య, రూపిణీ , ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జనవరి నెలలో దేవరపల్లి హైవేపై రయ్, రయ్

**వైరా నుంచి జంగారెడ్డిగూడెం వరకు రాకపోకలకు ప్లాన్**
**ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో 105 కి మీ రహదారి**
**మొత్తం రూ 4.054 కోట్లతో 162 కీ మీ నిర్మాణం**
**11 చోట్ల ఎంట్రీ - ఎగ్జిట్ పాయింట్లు**
**మొత్తం 124 బ్రిడ్జిలు అండర్ ప్రాసులు**



వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారిపై జనవరిలో రాకపోకలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. హైవే పనులు పూర్తిస్థాయిలో కాకపోవడంతో ముందుగా వైరా నుంచి ఆంధ్రప్రదేశ్ లోని జంగారెడ్డిగూడెం వరకు వాహనాలను అనుమతించేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు సంక్రాంతి నాటికి పెండింగ్ పనులు పూర్తి చేసి టోల్ ప్లాజాలను రెడీ చేసేందుకు ఢిల్లీలోని ఉన్నతాధికారులకు లేఖ రాశారు" వైరా జంగారెడ్డిగూడెం మధ్య (120 కిలోమీటర్లు ) వాహనాలు నడిచేలా టోల్ ప్లాజా టెండర్లు ప్రక్రియ పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. దంసలాపురం ఎగ్జిట్ రైల్వే ఓవర్ బ్రిడ్జి మున్నేరు బ్రిడ్జి పనులను వేగవంతం చేసేలా కాంట్రాక్టు ఏజెన్సీ పై ఒత్తిడి చేస్తున్నారు. కొదుమూరు సమీపంలో ఉన్న విద్యుత్ హై టెన్షన్ లైన్ షిఫ్టింగ్ పైన ఫోకస్ పెట్టారు.

### కనీసం గంటన్నర సమయం ఆదా

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ ఎ) ఆధ్వర్యంలో తెలంగాణ ఏపీని కలుపుతూ ఖమ్మం దేవరపల్లి మధ్య 162 కిలోమీటర్ల మేర రూ4.054 కోట్లతో" ఈ హైవేను ఐదు ప్యాకేజీలుగా నిర్మిస్తున్నారు ఇందులో ఖమ్మం జిల్లాలో మూడు ప్యాకేజీలు ఉన్నాయి రహదారి నిర్మాణం పూర్తయితే హైదరాబాదు నుంచి ఖమ్మం మీదుగా ఏపీలోని రాజమండ్రి వైజాగ్ వెళ్లేందుకు ప్రయాణ సమయం తగ్గనుంది సూర్యాపేట నుంచి విజయవాడ వెళ్లకుండా ఖమ్మం మీదుగా ప్రయాణిస్తే గంటన్నర లోపే "ఖమ్మం నుంచి రాజమండ్రి వెళ్ళవచ్చు. గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు మీదుగా వందనం సమీపంలో నాగపూర్ అమరావతి హైవే పై వెళుంది. ఇక్కడ రెండు హైవేలు అనుసంధానికి క్లోవర్ లీఫ్ ఇంటర్ చేంజ్ నిర్మించనున్నారు.

### సదుపాయం ఇది



ఈ గ్రీన్ ఫీల్డ్ హైవేలో మొత్తం 11చోట్ల ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు ఉన్నాయి ఖమ్మం జిల్లాలో ప్రధాన రహదారులు పెద్ద గ్రామాలు పట్టణాలు ఉన్నచోట 8 ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నారు. వాహనాలు ఎక్కడంటే అక్కడ హైవేపీకి ఎక్కేందుకు వీలు ఉండదు . పశువులు జంతువులు రాకుండా యాక్సెస్ కంట్రోల్ హైవేగా నిర్మిస్తున్నారు. టూవీలర్లు ఆటోలు ట్రాక్టర్లు కూడా అనుమతించరు కార్లు బస్సులు లారీలు ఇతర భారీ వాహనాలకి అనుమతి ఉంటుంది.

### జాతీయ రహదారుల ప్యాకేజీ వివరాలు

ప్యాకేజీ పొడవు నిధులు రూపాయలు కోట్లల్లో ఈ విధంగా ఉన్నాయి.

తల్లంపాడు సోమవారం 33.60..1.063
సోమవారం చింతగూడెం 39.51..761.73
చింతగూడెం రేచర్ల42.11.948.6
రేచర్ల గురవాయిగూడెం 27.41 569.37
గురవాయిగూడెం దేవరపల్లి 29.46.711.94

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు తరహాలో హైవేపై ఎంట్రీ ఎగ్జిట్ దగ్గర టోల్ ప్లాజా లు ఉంటాయి . హైవేలో ఎక్కడ ఎంట్రీ అయ్యారు ఎక్కడ ఎగ్జిట్ అయ్యారో గుర్తించి దాని ప్రకారమే ఫాస్ట్ గ్ బ్యాలెన్స్ కట్ అవుతుంది. ఎంట్రీ ఎగ్జిట్ దగ్గర వాహనాల డ్రైవర్లు ప్రయాణికుల రెస్ట్ తీసుకునేందుకు 6. ట్రాక్ లైన్ లను సిద్ధం చేస్తున్నారు. డొంకదారులు అంతర్గత రహదారుల దగ్గర అండర్ పాస్ లు సాగునీటి కాలువల దగ్గర అండర్ బ్రిడ్జిలు (124) నిర్మించనున్నారు.

# రైతులకు రబీ వరి పంటకు బోనస్ ఇవ్వాలి

**మర్చిపోయిన రాష్ట్ర ప్రభుత్వం**
**మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్**



వైరా, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం గత రబీ సీజన్లో రైతులకు వేయవలసిన సన్న వడ్ల బోనస్ వేయకుండా రైతులను అప్పుల ఊబిలో కూరుకొని పోయే విధంగా చేస్తుంది అసలే రబీ పంటలు ధాన్యం దిగబడి రాక రైతులు ఆర్థికంగా నష్టపోవడం జరిగింది. రైతులు బోనస్ వస్తుందని ఆశతో సన్న రకం దాన్యం పండించడం జరిగింది. గత సీజన్లో రబీ పంటకు బోనస్ వేయకపోగా రైతులకు ధాన్యములో నాణ్యత లేదని అనధికారికంగా క్వింటాకు ఐదు కేజీల నుండి పది కేజీల వరకు తరుగు తీయడం వలన రైతులు ఒక్కో క్వింటాకు సుమారు 150 నుండి 200 రూపాయల వరకు నష్టపోవడం జరిగింది. బోనస్ దేవుడు ఎరుగు ప్రస్తుతం రైతులకు మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు అయింది. అంటే పరుగు రూపేనా నష్టపోవడం జరిగింది. గతంలో రబీ పంట బోనస్ ఖరీఫ్ పంటతో కలిపి వేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మాత్రం ఖరీఫ్ పంట సన్నవడ్లకు మాత్రమే కొంతమంది రైతులకు బోనస్ వేయడం జరిగింది. ఇలా జరగటం వలన గతరబీ సీజన్లో వేసిన రైతులకు బోనస్ రాదని రైతులే రబీ పంట బోనస్ గురించి మర్చిపోయే విధంగా తయారు చేయడం జరుగుతుంది. కాబట్టి రైతులు అధైర్యపడుతున్నారు. దీనిపై రైతులకు నిజాలు చెప్పి రబీ వరి పంట కూడా బోనస్ వేసి రైతులను ఆర్థికంగాఆదుకోవాలని కోరారు.

# సుద్ధపల్లి నూతన సర్పంచ్ పాలకవర్గాన్ని సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 27 నేటి శుభోదయ: శనివారం నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తాను మర్యాద పూర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైన సుద్దపల్లి గ్రామ సర్పంచ్......ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే నూతనంగా గెలిచిన సర్పంచ్ పానుగంటి రూపాసతీష్ రెడ్డిని,ఉప సర్పంచ్ పిట్ల క్రాంతి కుమార్,వార్డు సభ్యులను ఘనంగా శాలువతో సన్మానించిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా.ఈ యొక్క కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీష్ రెడ్డి,వినోద్ రెడ్డి,గణేష్,విజయ్,పాల్గొన్నారు...

# డెస్క్ జర్నలిస్టుల సమస్య పరిష్కరిస్తాం

## డీజేఎఫ్ టీ నేతలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ

## టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నేతృత్వంలో వినతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: డెస్క్ జర్నలిస్టులకూ గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేలా చూస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.



డెస్క్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీ సభ్యులు, టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు సంయుక్తంగా శనివారం మహబూబాబాద్ లో మంత్రికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్యలను డీజేఎఫ్ టీ నేతలతో కలిసి టీడబ్ల్యూజేఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు సాగర్ దువ్వా, స్టేట్ కౌన్సిల్ సభ్యులు నాగేందర్ రెడ్డి వివరించారు. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) అడహక్ కమిటీ కన్వీనర్ కాంకూరి వెంకటేశ్వరరావు, కో- కన్వీనర్లు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, వంశీ, శాబాద్ కరుణాకర్ రెడ్డి, నాయకులు వెంకటప్పయ్య, వీరభద్రాచారి, బాలకృష్ణ, అశోక్, కరుణాకర్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు యాస లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

# 'సర్వజ్ఞ' విద్యార్థి ప్రతిభ

## సంస్కృతి పరిచయ పరీక్షలో గగన్ కు ద్వితీయ స్థానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల వీడిఓస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు ఆధ్యాత్మిక, సాంస్కృతిక రంగాలలో తమ ప్రతిభను చాటారు. ఈ నెల 21వ తేదీ (ఆదివారం) నాడు 'జనహిత' ఆధ్వర్యంలో నిర్వహించిన "సంస్కృతి పరిచయం" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రామాయణ, మహాభారత పరీక్షలో సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో సర్వజ్ఞ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి నల్లజల్ల గగన్ అసాధారణ ప్రతిభను కనబరిచి, జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ ఘనతకు గాను విశ్వ హిందూ పరిషత్ వారు అందజేసిన షీల్డ్, "విలువల నిర్మాణమే జాతి నిర్మాణం" అనే నినాదంతో కూడిన ప్రమాణ పత్రాన్ని పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ చేతుల మీదు గా గగన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్షించారు. గగన్ సాధించిన ఈ విజయం పాఠశాలకు గర్వకారణమని, ఇటువంటి పోటీలు విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. చదువుతో పాటు ఇతర కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ చాటడం వల్ల పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు వస్తుందని, భవిష్యత్తులో విద్యార్థులందరూ ఇలాగే మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం పాల్గొని విజేత గగన్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజా హృదయ విజేత నూకల

## సంస్కరణల అద్దం రామచంద్రారెడ్డి

## ఆయన పేరు చిరస్థాయిగా నిలిచేలా గౌరవించుకుంటాం

## నూకల విగ్రహావిష్కరణ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మహబూబాబాద్, నేటి శుభోదయ ::: రాజకీయాల్లో విలువలకు నిలువుటద్దంగా, నిరుపేదల ఆశాజ్యోతిగా వెలిగిన మహోన్నత నాయకుడు స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డి అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూకల రామచంద్రారెడ్డి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పేదల పక్షపాతి నూకల వారు భూస్వామ్య కుటుంబంలో పుట్టినా, తన జీవితాంతం సామాన్యుల కోసమే తపించారని పొంగులేటి కొనియాడారు. ముఖ్యంగా రెవెన్యూ మంత్రిగా ఆయన చేసిన భూ సంస్కరణలు విప్లవాత్మకమైనవని, నేటి తరానికి ఆయనొక దిక్సూచి అని అన్నారు. గిరిజన, లంబాడీ సోదరులను ఎస్టీ జాబితాలోకి చేర్చడంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపో తుందన్నారు. చిరస్థాయిగా ఆయన జ్ఞాపకాలు గత పాలకులు రామచంద్రారెడ్డి విగ్రహ పనులను అసంపూర్తిగా వదిలేస్తే, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాధ్యతగా పూర్తి చేసిందని మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు ఒక ప్రధాన నీటి కాల్వకు లేదా మెడికల్ కాలేజీకి ఆయన పేరు పెట్టే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి త్వరలోనే శుభవార్త చెబుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు బలరామ్ నాయక్, రఘురామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, పలువురు ఎమ్మెల్యేలు, నూకల కుటుంబ సభ్యులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ ఇన్ఫార్మర్ నెపంతో హత్య చేసిన మావోలు



హైదరాబాద్ , నేటి శుభోదయ ::: చతిస్గడ్ రాష్ట్రంలోని పామిడి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి 10 గంటలకు మాజీ మావోయిస్టును పోలీస్ ఇన్ ఫార్మర్ నేపంతో ఇద్దరు వ్యక్తులు( యాక్షన్ టీం ) బుద్ర నివసిస్తున్న ఇంటికి వెళ్ళి హతుడు నిద్రిస్తుండగా నిద్రలేపి హత్య గావించారు. వివరాల్లోకి వెళితే పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్ర పల్లి గ్రామంలోని పోతినపారా గుంపు కు చెందిన పూనెం. బుద్ర (28) అనే మాజీ మావోయిస్టు ను పోలీస్ ఇన్ ఫార్మర్ నేపంతో తలపై గొడ్డలితో నరికి మావోయిస్టులు హత్య చేశారు.హతుడు భద్రు 2020 సంవత్సరంలో సుకుమ జిల్లా కేంద్రంలో పోలీసులు ఎదుట లొంగిపోయాడు.



# ఏటీఎంలలో చోరీ సంఘటన స్థలాలను పర్యవేక్షించిన ఇంచార్జి పోలీస్ కమిషనర్

## ఐదు స్పెషల్ టీం ల ఏర్పాటు, ముమ్మరంగా తనిఖీలు

పోలీస్ కమిషనర్ కార్యాలయం నిజాంబాద్ తేదీ: 27-12-2025: నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 27 నేటి శుభోదయ: శనివారం తెల్లవారుజామున నిజామాబాదు నగరంలో 4వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్ర బ్రాంచ్ కు



సంబంధించిన డెవలప్మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏ.టి.ఎమ్,5వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద గల ఎస్.బి.ఐ బ్యాంక్ ఏ.టి.ఎమ్ లను గుర్తుతెలియని దొంగలు దాడి చేసి అందులో గల నగదును దాదాపు 30 లక్షల వరకు దోచుకుని వెళ్లినటువంటి సంఘటన స్థలాన్ని పర్యవేక్షించిన నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్



కమిషనర్ ఎం.రాజేష్ చంద్ర,ఐ.పీ.ఎస్.,(కామారెడ్డి) సంఘటన స్థలాన్ని పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సంఘటనల స్థలాలను క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగింది.తగు చర్యలు,సంఘటన స్థలాల పరిశీలన:ఏటీఎంల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి,చోరీ జరిగిన విధానం, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలను అధ్యయనం చేశారు.

సీసీటీవీ ఫుటేజ్ సేకరణ:ఏటీఎం లోపల,పరిసర ప్రాంతాల సీసీటీవీ దృశ్యాలను సేకరించి విశ్లేషణకు ఆదేశించారు.

ప్రత్యేక బృందాల ఏర్పాటు:క్లూస్ టీమ్,సాంకేతిక నిపుణులు,స్థానిక పోలీస్ బృందాలతో,5 ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేశారు.

పెట్రోలింగ్ పెంపు:రాత్రి వేళల్లో ముఖ్యంగా ఏటీఎంలు,బ్యాంకులు,జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో మొబైల్ పెట్రోలింగ్ పెంచారు.

నిఘా కట్టుదిట్టం:జిల్లాలో ప్రవేశ-నిష్క్రమణ పాయింట్లలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు.

బ్యాంకులతో సమన్వయం:ఏటీఎం భద్రతను బలోపేతం చేయడానికి బ్యాంక్ అధికారులతో సమన్వయం చేసుకొని అలారం వ్యవస్థలు,అదనపు సీసీటీవీలు,లైటింగ్ మెరుగుదలపై సూచనలు ఇచ్చారు.

ప్రజలకు భరోసా:జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉందని ప్రజలకు భరోసా కల్పించారు.

త్వరిత చర్యల ఆదేశాలు:నిందితుల గుర్తింపు,పట్టుకునే ప్రక్రియను వేగవంతం చేయాలని దర్యాప్తు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ చర్యలతో నగరంలో భద్రత మరింత బలోపేతం చేసి,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తున్నదని తెలియజేసారు.ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపుడీసీపీ(అడ్మిన్) జి.బస్వారెడ్డి,నిజామాబాదు ఏసిపి రాజా వెంకటరెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం,4వ టౌన్ ఎస్హెచ్ఓ సతీష్ కుమార్,టౌన్ సిఐ శ్రీనివాస్ రాజ్,4వ టౌన్ ఎస్ఐ గంగాధర్,బ్యాంక్ మేనేజర్ శివకుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టు కు అన్యాయం చేస్తే సహించేది లేదు

## తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

## ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా

## జీవో 252 ను సవరించాలని కలెక్టర్ కు వినతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 వల్ల రాష్ట్రంలోని పదివేల మంది జర్నలిస్టులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని, అటువంటి జీవోను తక్షణమే సవరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. నూతన అక్రిడేషన్ లకు సంబంధించి జారీ చేసిన జీవో 252 ను సవరించాలని పాత జీవోను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట టి యు డబ్ల్యూ జె (టి జే ఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ




మాట్లాడుతూ ప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల జారీ చేసిన జీవో ఫలితంగా రాష్ట్రంలో పదివేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు అందకుండా పోయే ప్రమాదం ఉందని, పాత జీవో వల్ల వేలాదిమంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు సక్రమంగా అందాయ అని, జర్నలిస్టుల మధ్య బేధాభిప్రాయాలు చూపిస్తూ అక్రిడేషన్లకు కోత విధించే విధానం హేయమైన చర్య అని దుయ్యబట్టారు. గతంలో అమలులో ఉన్న జీవో నం.239 ప్రకారం పెద్ద పేపర్లకు 20 మంది కరస్పాండెంట్లు, 20 మంది డెస్క్ జర్నలిస్టులు, 4 కెమెరామెన్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేసే వారిని, ప్రస్తుతం జీవో నెం. 252 ద్వారా ఈ సంఖ్యను 12 కరస్పాండెంట్లు, 12 డెస్క్ జర్నలిస్టులు, 3 కెమెరామెన్లకు తగ్గించడం బాధాకరం అన్నారు. జిల్లా స్థాయిలో కూడా ఈ తరహా పత్రికలు, శాటిలైట్ ఛానళ్లకు కోత విధించడం ఆవేదన కలిగిస్తుందన్నారు. అలాగే, ప్రసారాలు జరుగుతున్న ప్రతి జిల్లాలో గతంలో 4 అక్రిడిటేషన్లు ఇచ్చేవారని, ఇప్పుడు ఒకే జిల్లాలో కేవలం 2 అక్రిడిటేషన్లు మాత్రమే ఇస్తామని పేర్కొనడం అనేక మంది జర్నలిస్టుల పై ప్రభావం చూపుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంతి రెడ్డి, కె . హరీష్ , ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, మందుల ఉపేందర్, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, తదితరులు మాట్లాడుతూ ముఖ్యంగా డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ 'మీడియా కార్డు' పేరిట విభజన తీసుకురావడం జర్నలిస్టు సమాజంలో తీవ్ర చర్చకు, అసంతృప్తికి దారితీస్తోందని,ఇది ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. తక్షణమే 252 జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కు జర్నలిస్టుల బృందం వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, మందటివెంకటరమణ,కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, పలు విభాగాలకు చెందిన జర్నలిస్టు నేతలు శ్రీధర్ శర్మ, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, పానకాల రావు, జీవన్ రెడ్డి, కరీష అశోక్, తిరుపతిరావు, జై కిసాన్ శ్రీనివాస్, వెంకటరెడ్డి, సాయి, నరేష్ ,రోజా, మోహన్, కళ్యాణ్, నల్లమోతు శ్రీనివాస్, ఉల్లోజు రమేష్, శేఖర్, రవీందర్, వి5యాదగిరి, హుస్సేన్, శంకర్, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పాశం వెంకటేశ్వర్లు, మహేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సొసైటీలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండాలి

## రైతులకు ఇబ్బందులు ఏర్పడితే అధికారులదే బాధ్యత

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## ఖానాపూర్ లో ఎరువుల గిడ్డంగి ఆకస్మిక తనిఖీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 27 నేటి శుభోదయ: జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్ లలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.యాసంగి సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాకు కేటాయించబడ్డాయని తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రతి సొసైటీకి ఎరువులను చేరవేస్తూ,రైతులకు పంపిణీ జరిగేలా కృషి



చేయాలన్నారు.ఖానాపూర్ లోని ఎరువుల గిడ్డంగిని కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.గోడౌన్ లో నిల్వ ఉన్న యూరియా,ఇతర ఎరువులను పరిశీలించి,స్టాక్ వివరాల రిజిస్టర్ లో పొందుపరచిన వాటికి అనుగుణంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు.ఇప్పటివరకు జిల్లాకు ఈ సీజన్ లో వచ్చిన ఎరువుల నిల్వలు ఎన్ని,ఇంకనూ ఎంత పరిమాణంలో నిల్వలు రావాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నందున ఎక్కడ కూడా ఎరువుల కొరత ఏర్పడకుండా రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలకు చేరవేయాలని అధికారులకు సూచించారు.ఎరువుల కోసం ఎక్కడైనా రైతులు ఇబ్బందులు పడితే,సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఎక్కడ కూడా ఎరువుల కోసం రైతులు క్యూ లైన్ లలో నిలబడడం వంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా,ముందుగానే వారికి రెండు విడతలకు సరిపడా ఎరువుల బస్తాలను సొసైటీల ద్వారా పంపిణీ చేయాలని సూచించారు.ఎరువుల కేటాయింపులు,పంపిణీ ప్రక్రియలను ప్రతి రోజు పర్యవేక్షించాలని,ఎక్కడైనా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు నెలకొని ఉంటే పరస్పర సమన్వయంతో వెంటనే వాటిని పరిష్కరించుకోవాలని వ్యవసాయ,మార్క్ ఫెడ్,సహకార శాఖల అధికారులకు హితవు పలికారు.ఎరువుల పంపిణీ తీరుతెన్నులపై ప్రతి రోజు తనకు నివేదిక పంపాలని ఆదేశించారు.నిల్వలు మిగిలి ఉన్నప్పుడే సొసైటీల ద్వారా ఇండెంట్ పెట్టి స్టాక్ తెప్పించుకునేలా చూడాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని హితవు పలికారు.ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు.యూరియా ఎరువుల విషయమై రైతులు కూడా ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని,జిల్లాలో ఇప్పటికే సరిపడా స్టాక్ ఉందని,ఇంకనూ యూరియా నిల్వలు ముందస్తుగానే తెప్పిస్తున్నామని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి,సహకార శాఖ అధికారి రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

## దళిత కాలనీల్లో మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు మొదటి ప్రాధాన్యత

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల జిల్లా పరిధిలోని ఎస్ సి, ఎస్టీ, బి సి, మైనారటీ ప్రజలు అధికంగా ఉండే దళిత కాలనీలలో తన ఎంపీ నిధులచే నిర్మాణం చేసే మినరల్ వాటర్ ప్లాంట్లకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, స్కూల్లు, ప్రభుత్వం ఆసుపత్రులు, ఆర్ టీ సి బస్టాండ్లతో పాటు నిరుపేదలు అధికంగా ఉన్న కాలనీ లలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి శుద్ధి చేసిన మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పగిడ్యాల రోడ్డులోని బైరెడ్డి నగర్, సి ఎస్ ఐ పాలెం, సంతగేటు స్కూల్ సమీపంలో, ప్రభుత్వం ఆసుపత్రి ఆవరణలో, ఆర్ టీ సి కొత్త బస్టాండ్ ఆవరణలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులు రూ. 35 లక్షలతో నూతంగా మినరల్ వాటర్ ప్లాంట్లు నిర్మాణం పూర్తి చేసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజల ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ఎంపీ నిధులు ఎక్కువ ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా మినరల్ వాటర్ ప్లాంట్ల వద్ద క్యూ పద్ధతి, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. శుద్ధి చేసిన మంచినీరుతో ఎక్కువ రోగాలు దూరం అవుతాయని, కలుషిత నీటికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ చాంద్ బాషా, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ నాగేశ్వరావు, మురళీధర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రఘు రామిరెడ్డి టి.డీ.పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## పాతర్లపాడు గ్రామంలో గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ



తిరుమలాయపాలెం డిసెంబర్ 27 (నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు నూతన గ్రామ సర్పంచి శ్రీమతి జడల సుష్మ రమేష్ గౌడ్ గార్లు గొర్రెలకు మేకలకు నట్టలనివారణ మందును కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది... సరియైన సమయంలో గొర్రెలకు మేకలకు నట్టలనివారణ మందును త్రాగించడం , వలన బాహ్య పరాన్న జీవులు . మరియు అంతర్గత పరాన్న జీవుల నుండి రక్షించబడతాయి అని శ్రీమతి సుష్మ రమేష్ సర్పంచి గారు తెలియజేశారు... జల్లేపల్లి పశుసంవర్ధశాఖ జూనియర్ పశువద్యాధికారి సట్ల అశోక్ గారు నట్టల నివారణ మందు త్రాగించనిచో గొర్రెలు మేకలు బరువు తగ్గటం పాల ఉత్పత్తి తగ్గటం పెరుగుదల లేకపోవడం వంటివి జరుగుతుంది. దీనివల్ల గొర్రెల కాపర్లు తమ ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుంది అని తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు శ్రీ సోమనబోయిన అంజయ్య, ఊదరి అశోక్, జక్కుల యాకయ్య, సందీప్, నవీన్, రొట్టెల నాగేందర్, శ్రీను, మహేష్ సోమనబోయిన మహేష్, నారాయణ, ఊదర్ లింగయ్య, పరమేష్ ,వరద లచ్చయ్య మరియు యాదవ సంఘం నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఖమ్మంలో ఘనంగా టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

### ఐడీఓసీలో ఉద్యోగుల నుంచి విశేష స్పందన



ఖమ్మం, నేటి శుభోదయ ::: టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఉత్సాహంగా అధిక సంఖ్యలో పాల్గొని టీఎన్జీఓఎస్ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ, బీసీ సంక్షేమ శాఖ, ఎస్.టి సంక్షేమ శాఖ, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ (డీడబ్ల్యూఓ), ఎస్.సీ సంక్షేమ శాఖ, ఎస్.సీ కార్పొరేషన్ కార్యాలయ ఉద్యోగులు అలాగే ఐడీఓసీ ఖమ్మంలో పనిచేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని టీఎన్జీవోస్ సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు పాల్గొని ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా టీఎన్జీవోస్ యూనియన్ సభ్యత్వం తీసుకొని యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కోశాధికారి వెంకన్న, వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. అస్లాం ఖాన్ , పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకరాచారి , నగర శాఖ ఈసీ మెంబర్ కే. పవన్ కుమార్ , ఎం. చంద్రశేఖర్ , పరిపాలన అధికారి, బీసీ సంక్షేమ శాఖ, ఖమ్మం, నారాయణ రెడ్డి , పరిపాలన అధికారి, ఎస్.టి సంక్షేమ శాఖ, ఖమ్మం, శ్రీ వెక్కిరాల శ్రీనివాసరావు , పరిపాలన అధికారి, సముద్రాల శ్రీనివాసరావు , పరిపాలన అధికారి, ఎస్.సీ సంక్షేమ శాఖ, ఖమ్మం, అలాగే రాంబాబు , శ్రీనివాస్ , నాగార్జున , రవికిరణ్ , రాకేష్ , శారద , ఫాతిమా , రంగు రమాదేవి తదితర ఉద్యోగులు పాల్గొని ఈ సభ్యత్వ కార్యక్రమమును విజయవంత చేశారు.



## భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 27 నేటి శుభోదయ: భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు.శనివారం ఆయన నందిపేట తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి,భూభారతి పెండింగ్ దరఖాస్తులపై రెవెన్యూ అధికారులు,సిబ్బందితో సమీక్ష జరిపారు.నందిపేట మండలంలోని ఒక్కో గ్రామం వారీగా పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను ఎలా పరిష్కరించాలనే విషయాలపై కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను,సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అన్నారు.అర్జీలను తిరస్కరించినట్లైతే అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు.చిన్నచిన్న కారణాలతో అర్జీలను తిరస్కరించకూడదని,అర్హులైన వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని హితవు పలికారు.ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా,పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని,భూభారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా పని చేయాలన్నారు.తదుపరి సమీక్ష నాటికి స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు.సమీక్షా సమావేశంలో తహసిల్దార్ సంతోష్,రెవెన్యూ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# చుట్టుముడుతున్న కేసులు

## కేసీఆర్ యాక్టివ్ అందుకే...?

హైదరాబాద్, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రాజకీయంగా యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. పదిహేను రోజుల్లో మూడు బహిరంగసభలు పెడతామని అంటున్నారు. ఇలా చెప్పి వారం అవుతోంది కానీ ఇప్పటి వరకూ ఒక్క బహిరంగసభ తేదీని ఖరారు చేయలేదు. ఎక్కడ పెట్టాలో కూడా నిర్ణయించలేదు. కానీ కేసీఆర్ మాత్రం సమావేశాల పేరుతో హడావుడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అసలు లేని ఇష్యూను తెరపైకి తెచ్చి రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. కృష్ణా నీటి విషయంలో కొత్తగా ఎలాంటి డెలవప్‌మెంట్స్ లేకపోయినా ఎప్పుడో జరిగిపోయిన వాటితో హడావుడి చేస్తున్నారు. ఇదంతా ఎందుకు అన్న సందేహం చాలా మందికి వస్తున్నా సమాధానాలు మాత్రం ఇప్పుడే మెల్లమెల్లగా తెలుస్తున్నాయి.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఖాయమని ప్రచారం

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ దాదాపుగా పూర్తయిందనుకున్న దశలో తెలంగాణ ప్రభుత్వం అనూహ్యాగా సీనియర్ ఐపీఎస్ సజ్జనార్ నేతృత్వంలో సిట్ ను ఏర్పాటు చేసింది. ఏమీ దొరకక సిట్ ను ఏర్పాటు చేసిందని అను కున్నారు.కానీ పెద్ద స్థాయి వ్యక్తులను విచారణకు పిలవాలన్నా అరెస్టులు చేయాలన్నా ఆ స్థాయి అధికారులు



ఉండాలన్న ఉద్దేశంతో సజ్జనార్‌కు అవకాశం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఆయన కూడా సీరియస్ గానే ఉన్నానని సంకేతాలు పంపుతున్నారు. గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు కేసీఆర్, కేటీఆర్ లతో సన్నిహితంగా ఉన్నా ఇప్పుడు మాత్రం అలాంటిదేమీ గుర్తుండనట్లుగా చర్యలు తీసుకుంటున్నారు. అయితే ఈ విషయం కేసీఆర్ గుర్తు పట్టేశారని అందుకే ప్రజల్లోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు.

### నోటీసుల్ని బట్టే బహిరంగసభల తేదీలు?

పదిహేను రోజుల్లో బహిరంగసభలు అని కేసీఆర్ ప్రకటించినప్పటికీ ఆ తేదీలు ట్యాపింగ్ కేసులో సిట్ నుంచి వచ్చే నోటీసుల్ని బట్టి ఉంటాయని తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు చెందిన నేతల్ని ఫామ్ హౌస్ కు పిలిపించి మాట్లాడారు కేసీఆర్. కానీ తేదీలను ఖరారు చేయలేదు. 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని అవి అయిపోయాక బహిరంగసభల తేదీలను ఖరారు చేద్దామని చెప్పారు. ఆ లోపే పోలీసుల నోటీసులు వస్తే దానికి తగ్గట్లు బహిరంగసభలు నిర్వహించనున్నారు. తాము జనాల్లోకి వస్తుంటే భయపడి అడ్డుకోవడానికి కేసులు, నోటీసులు అని ఆరోపించడానికి బాగుంటుందని అనుకుంటున్నారు.

### అరెస్టుల భయంతోనే తిట్లందుకుంటున్నారా?

రెండేళ్లుగా కేసీఆర్ పెద్దగా మాట్లాడలేదు. కానీ ఇప్పుడు ప్రెస్మీట్లు పెట్టి తిట్లందుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా కౌంటర్ ఇస్తే మరింతగా తిడుతున్నారు. ఇది రెచ్చగొట్టే వ్యూహమా లేకపోతే కోపాన్ని కంట్రోల్ చేసుకోలేకపోతున్నారా అన్నది రెండు వర్గాలకే తెలుసు. కానీ రాజకీయం మాత్రం మారిపోయింది. ఇష్టం వచ్చినట్లుగా తిట్టుకుంటున్నారు. దీనికి బ్యాక్ గ్రౌండ్ మాత్రం తెర వెనుక కదులుతున్న కేసుల వ్యవహారమే అనుకోవచ్చు.

# ఏదులాపురం మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**9 నెలల కాలంలో సమీకృత మండల కార్యాలయాల భవన నిర్మాణ పనులు పూర్తి**

**రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**


**ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, ఏదులాపురం, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా



పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి పనులు కూడా ఎక్కడ తగ్గకుండా ప్రజా ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగా లేకపోయినా ఖమ్మం రూరల్ మండలంలో కార్యాలయ సముదాయ నిర్మాణ పనులు 45 కోట్ల రూపాయలతో చేపట్టామని, వీటిని 8 నుంచి 9 నెలల కాలంలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి సుపరిపాలన అందించాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి గత 2 సంవత్సరాల కాలంలో 221 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీలో అవసరమైన రోడ్లు, డ్రైయిన్, త్రాగునీటి సరఫరా, ఇతర పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 530 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రాబోయే 3 సంవత్సరాల కాలంలో రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. పేదలు ఆత్మగౌరవంగా భావించే సొంతింటి కలలను నెరవేర్చే దిశగా ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు రెగ్యులర్ గా చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 45 కోట్ల వ్యయంతో సమీకృత మండల కార్యాలయ సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, మండల కార్యాలయ పనులు కూడా వడి వడిగా సాగుతున్నా యని, రాబోయే ఆగస్టు నాటికి ప్రజలకు ఈ సముదాయం అందుబాటులోకి తీసుకొని రావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 13 శాఖల కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణ పనులు జరుగుతున్నా యని, ఇక్కడ భవన నిర్మాణ నాణ్యతలో మంచి ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయా లకు వచ్చే ప్రజల కోసం అన్ని సదుపాయాలతో కూడిన వెయిటింగ్ హాలు, లాంజ్, అధికారులకు మంచి ఛాంబర్స్ తో కలెక్టరేట్ కంటే మెరుగ్గా మండల సముదాయ కార్యాలయ భవనాన్ని మంత్రి సూచనలు మేరకు డిజైన్ చేశామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం తదుపరి ఖమ్మం రూరల్ మండలంలోని 129 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఆర్డీఓ నరసింహా రావు, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్‌లో ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజ



జవహర్ నగర్, నేరెడ్ మెట్, డిసెంబర్ 27:(**నేటి శుభోదయ**): బాలాజీ నగర్‌లోని హరిహరపుత్ర అయ్యప్ప ఆలయంలో శనివారం మండల పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి హోమంతో కార్యక్రమాలు ప్రారంభమై, మధ్యాహ్నం పడిపూజ, భజన కార్యక్రమం, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పల్లకి సేవ, హరివరాసనం అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు, స్వాములకు అయ్యప్ప స్వామి అనుగ్రహం కలగాలని ఆలయ కమిటీ ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, దేవేందర్ రెడ్డి స్వామి, పాండురంగం సెట్, సుధాకర్ గౌడ్, నవీన్ స్వామి, చెన్నారెడ్డి స్వామి, శ్రీమన్నారాయణ స్వామి, నరసింహ స్వామి, మహేష్ గుప్తా స్వామి, బిక్షపతి సేటు, కిరణ్ స్వామి, భార్గవ్, వేణు, రవి, సిద్దేశ్వర గురు స్వామి, శ్రీశైలం గురు స్వామి, జిట్టా శ్రీనివాస్ స్వామి, నరేష్ గురు స్వామి, సంతోష్ స్వామి, నర్సింగ్ రావు స్వామి, ప్రవీణ్ స్వామి తదితర అయ్యప్ప సేవకులు, రామదండు భజన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## మౌలాలి దర్గా ఉర్స్‌కు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




నేరెడ్ మెట్, డిసెంబర్ 27:(**నేటి శుభోదయ**): మౌలాలి దర్గా వద్ద జనవరి 1 నుంచి 8 వరకు జరగనున్న వార్షిక ఉర్స్ ఉత్సవాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉర్స్ ఉత్సవాల సమయంలో రోజువారీ పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేయాలని, త్రాగునీటి సరఫరాకు ప్రతిరోజూ ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం చలిచే మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాల కోసం అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని, ఉత్సవ ప్రాంగణం మరియు పరిసరాల్లో తగినంత దీపాల వెలుగులు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉత్సవాల నిర్వాహకులు తమ అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిపై వెంటనే స్పందించిన ఆయన సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి అన్ని సౌకర్యాలు అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఉర్స్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఉర్స్ ఉత్సవాల నిర్వాహకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలకు నష్టం లేకుండా ఆర్‌కే పురం ఫ్లైఓవర్ రూపకల్పన చేయాలి

### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నేరెడ్ మెట్, డిసెంబర్ 27:(**నేటి శుభోదయ**): ఆర్‌కే పురం ఫ్లైఓవర్ నిర్మాణం ప్రజల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా, ఇండ్లు-దుకాణాలకు ఎలాంటి నష్టం కలగకుండా ఉండేలా రూపకల్పన చేయాలని మల్కాజ్‌గిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మల్కాజ్‌గిరి నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలిసి ఫ్లైఓవర్ నిర్మాణ ప్రతిపాదనలపై ఆయన సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌కే పురం ఆఫీసర్స్ కాలనీ వాసులు, అలాగే ఫ్లైఓవర్ నిర్మాణంతో ఇండ్లు కోల్పోయే ప్రమాదంలో ఉన్న పల్లవి విల్లా అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు శాసనసభ్యుడిని కలిసి తమ సమస్యలను వివరించారు. ఫ్లైఓవర్‌ను తిరిగి రూపకల్పన చేసి ఇండ్లు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన రాజశేఖర్ రెడ్డి, అధికారులతో కలిసి పూర్తిస్థాయి సర్వే నిర్వహించి, ప్రజలకు నష్టం కలగకుండా అన్ని కోణాల్లో పరిశీలిస్తామని తెలిపారు.



ప్రజల దీర్ఘకాలిక అవసరాలు, రాకపోకల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆర్‌కే పురం ఆర్మీ స్కూల్ నుంచి మిలిటరీ ఆసుపత్రి సమీపం వరకు ఆర్మీ భూమిలో రోడ్డు వెడల్పు చేసి ఫ్లైఓవర్‌ను పొడిగించే అంశాన్ని సవివరంగా పరిశీలించాలని సూచించారు. ఫ్లైఓవర్ నిర్మాణంలో నిర్వాసితులయ్యే వారిని వ్యక్తిగతంగా కలిసి, న్యాయమైన పరిహారం అందేలా కృషి చేస్తానని, పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మల్కాజ్‌గిరి సర్కిల్ పట్టణ ప్రణాళిక అధికారి వి.బి. శ్రీనివాస్, ప్రాజెక్టు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అలాగే స్థానిక కాలనీలు, బస్తీల వాసులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు

### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, డిసెంబర్ 28:**(నేటి శుభోదయ):** విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని ఉత్తమ్‌నగర్‌లో ఉన్న వివేకానంద పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన 9వ, 10వ తరగతి గదులను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌తో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉత్తమ్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న వివేకానంద పాఠశాలలో నామమాత్రపు ఫీజులతో, ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాణ్యమైన విద్య అందించడం అభినందనీయమన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు విద్యాబోధన అందించడం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు పట్టుదలతో పాటు ఆసక్తితో చదివి తమ లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ్‌నగర్ కాలనీలోని పలు సమస్యలను సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయకుమార్, ప్రతినిధులు కెప్టెన్ సాయిబాబా, పాఠశాల కరస్పాండెంట్ సాయిబాబా గౌడ్, ప్రిన్సిపాల్ సంధ్యతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం

నేరెడ్ మెట్, డిసెంబర్ 27:**(నేటి శుభోదయ):** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఈ నెల 30వ తేదీ మంగళవారం ఆనంద్‌బాగ్ బృందావన్ గార్డెన్స్‌లో చతుర్థ వార్షిక ద్వాదశ ఆవృతి సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సునీల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో 3,333 మంది భక్తులు పాల్గొని సుమారు నాలుగు కోట్ల నామజపం చేయనున్నారని ఆయన పేర్కొన్నారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై తోమాల సేవ, అర్చన, ఊంజల్ సేవ, కళ్యాణోత్సవం, పవళింపు సేవలతో పూజా కార్యక్రమాలు ముగుస్తాయని వివరించారు. భక్తులు కుటుంబసమేతంగా పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని సునీల్ రెడ్డి కోరారు.

# దేశ రక్షణకై కమ్యూనిస్టుల ఐక్యత అనివార్యం

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ పిలుపు

### మోడీ ప్రభుత్వ పతనానికి నంద్యాల వేదికగా నాంది పలకాలి

### నాడు బ్రిటీష్‌వారితో పోరాటం, నేడు మతతత్వ శక్తులపై పోరాటం

### సిపిఐ శతజయంతి ఉత్సవాల్లో గర్జించిన కమ్యూనిస్టు నేతలు






నంద్యాల, నేటి శుభోదయ ::: భారత రాజ్యాంగాన్ని మనుస్మృతిగా మార్చాలని చూస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తుల పతనానికి కమ్యూనిస్టుల ఐక్యతే పునాది కావాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కె. రామకృష్ణ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతజయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో "కమ్యూనిస్టుల ఐక్యత - నేటి ఆవశ్యకత" అనే అంశంపై సదస్సు జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన కమ్యూనిస్టుల బలిదానాల వల్లే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామన్నారు. దేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, కమ్యూనిస్టులేనని, స్వాతంత్రోద్యమంలో పాల్గొనకుండా బ్రిటీష్ వారికి వత్తాసు పలికిన చరిత్ర ఆర్ఎస్ఎస్‌దని ఎద్దేవా చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4,500 మంది బలిదానాలతో 3,000 గ్రామాల్లో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సిపిఐ దేనని గుర్తుచేశారు. ?మోడీ పాలనలో అధికారంలోకి వచ్చాక దేశంలో రూపాయి విలువ పాతాళానికి పడిపోగా, నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని విమర్శించారు. సిబిఐ, ఈడి, ఎన్నికల సంఘం వంటి స్వయం ప్రతిపత్తి గల సంస్థలను గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్షాలను వేధిస్తున్నారని మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చేలా నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం దుర్మార్గమన్నారు. 2004లో కమ్యూనిస్టుల అండతోనే ఉపాధి హామీ, సమాచార హక్కు వంటి చట్టాలు సాధ్యమయ్యాయని వివరించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె. రామాంజనేయులు, పి. రామచంద్రయ్య మాట్లాడుతూ నేపాల్ దేశంలో ఇటీవల 10 కమ్యూనిస్టు పార్టీలు కలిసి ఒకే నేపాల్ కమ్యూనిస్టు పార్టీగా అవతరించాయని, మన దేశంలో కూడా కమ్యూనిస్టు పార్టీలన్నీ కలవాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. అడవుల్లో మావోయిస్టులను బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో చంపడం హేయమైన చర్య అని ఖండించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాజధాని పేరుతో మళ్ళీ భూసేకరణ చేస్తూ తన సన్నిహితులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోని ప్రభుత్వం, కార్పొరేట్ల రుణాలను మాత్రం లక్షల కోట్లలో మాఫీ చేస్తోందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి, వైసిపిలకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు మూడవ శక్తిగా ఎదగాల్సిన సమయం ఆసన్నమైందని వారు పిలుపునిచ్చారు. ?ఈ




కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు శంకరయ్య, ఉమ్మడి జిల్లా సిపిఐ సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు మురళి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, రాధాకృష్ణ, భార్గవ్ రఘురామమూర్తి, భాస్కర్, నాగరాముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శులు లక్ష్మీదేవి, సిపిఐ నాయకులు మోటా రాముడు, సోమన్న తదితర వామపక్ష నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద ఆదివాసి నాయకపోడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 27 నేటి శుభోదయ: శనివారం నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం నాగేపూర్ గ్రామానికి చెందిన కీర్తి శేషులు తోకల గంగాధర్ గత మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై చికిత్స పొందుతూ మృతి చెందినాడు,మృతుని కుమారుడు కూడా ఒక సంవత్సరం క్రితం చనిపోయినాడు,మృతునికి,ఇద్దరు పెళ్లి కానీ ఆడపిల్లలు ఉన్నారు అని మృతుని కుటుంబం పేద కుటుంబం అని తెలిసి నిజామాబాద్ జిల్లాలో ఉన్న ఆదివాసి నాయకపోడ్ కులస్తులు పేద వారికి సహాయం చేయాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసుకున్న నేను సైతం నాయకపోడ్ ల చేయుతకై అనే వాట్సప్ గ్రూపు ద్వారా చూసి జిల్లాలో ఉన్న ఉద్యోగస్తులు,వ్యాపారస్తులు,యువకులు జిల్లాలో ఉన్న కులస్తులు తల కొంత ఆర్థిక సాయం చేయడం జరిగింది.మొత్తం 38000/- విరాళాల రూపంలో వచ్చిన వాటిని ఆదివాసి నాయకపోడ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్ మృతుని కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారుడు వేంపల్లి లోలం గంగాధర్,జిల్లా ఉపాధ్యక్షుడు ఇంగోలీ సాయిలు,జిల్లా నాయకులు మన్నే సాగర్,దుంపల శ్రీనివాస్,నాగేపూర్ గ్రామ ఉపసర్పంచ్ సాయి కుమార్,కుల పెద్ద మనుషులు,మృతుని కుటుంబీకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కుల పెద్దమనుషులు గ్రామస్తులు విరి కుటుంబానికి జిల్లాలో ఉన్న ఆదివాసి నాయకపోడ్ కులస్తులు ఆర్థిక సాయం చేయడం ఎంతో సంతోష కరమని సహాయం చేసిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసినారు.

## తాసిల్దార్, ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ లు శీలం చంద్రశేఖర్ రెడ్డి, భూక్య బాలాజీ



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలం నారపనేని పల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి ,ఖానాపురం సర్పంచ్ భూక్య బాలాజీ శనివారం వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావుతో కలిసి తాహసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో సక్రియను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారపునేనిపల్లి సెక్రెటరీ మానస భవాని, పమ్మీ అశోక్ ,వీరంశెట్టి సీతారాములు ,షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు

## క్రీడలతో మానసిక ఉల్లాసం




నేటి శుభోదయం సిద్దిపేట రిపోర్టర్: హుస్నాబాద్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ బాడ్మింటన్ అసోసియేషన్ వారి దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా సిద్దిపేట మరియు కరీంనగర్ జిల్లా స్థాయి బాడ్మింటన్ టోర్నమెంట్, మెన్స్ ఓపెన్ టు ఆల్( డబుల్స్), ఉమెన్స్ ఓపెన్ టు ఆల్( సింగిల్స్) స్థానిక హుస్నాబాద్ ఇండోర్ స్టేడియంలో సెయింట్ జోసెఫ్ స్కూల్ వెనకాల ఆడుతున్న

క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని



టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా సిద్దిపేట గ్రంథాలయం చెర్మన్ కేడం లింగమూర్తి హాజరయ్యారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలు యువతను ప్రోత్సహించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఈ క్రీడలతో మానసిక ఉల్లాసం ఎంతో మెరుగుపడుతుంది. మాజీ మున్సిపల్ చెర్మన్ ఆకుల రజిత - వెంకన్న,జంగపల్లి వెంకట్ నరసయ్య జిల్లా యువజన క్రీడల అధికారి, వైస్ చెర్మన్ మున్సిపల్ అనిత - శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## "బెస్ట్ స్విమ్మర్ అవార్డు" గ్రహీతను సన్మానించిన

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 27 నేటి శుభోదయ: ఆసియాన్ పారా యూత్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్-దుబాయ్ 2025లో భారతదేశం తరపున పాల్గొని మూడు బ్రాంజ్ మెడల్స్ సాధించిన పారా స్విమ్మర్,నిజామాబాద్ పట్టణానికి చెందిన యువకుడు నీకేశ్ కిరణ్ కశేట్వర్, ల్అలాగే 2025-26 సంవత్సరానికి నిర్వహించిన నేషనల్ పారా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్స్ విజేతగా నిలిచి,"బెస్ట్ స్విమ్మర్ అవార్డు"ను అందుకోవడం భారతదేశానికి అంతర్జాతీయ,జాతీయ స్థాయిల్లో గర్వకారణమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నీకేశ్ కిరణ్ కశేట్వర్ ని శాలువతో ఘనంగా సత్కరించి,శుభాభినందనలు తెలియజేశారు.కఠినమైన శ్రమ,పట్టుదలతో సాధించిన ఈ విజయాలు యువతకు,ముఖ్యంగా పారా క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు.భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి దేశానికి,రాష్ట్రానికి,అలాగే నిజామాబాద్ పట్టణానికి మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు..

## నేర్రపల్లి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ ఆధ్వర్యంలో

### సర్పంచ్ గోడండ్ల హేమలత శ్రీహరి.

### ఉప సర్పంచ్ వేలగ వేణుగోపాల్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 27: ఇబ్రహీంపట్నం పరిధిలోని నెర్లపల్లి గ్రామపంచాయతీలో నెర్రపల్లి గ్రామం సర్పంచి హేమలత మాట్లాడుతూ, మొట్టమొదటి అండర్ డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం శంకుస్థాపన ప్రారంభించడం జరిగిందని అన్నారు, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని గ్రామంలో ఉన్న సమస్యలన్నిటిని ముందు ముందు అధికారుల దృష్టికి తీసుకెళ్లి గ్రామంలో ఉన్న పెండింగ్లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేయిస్తామని మాట్లాడారు.గ్రామంలో గ్రామ ప్రజలతో కలిసి ఉపసర్పంచ్ వార్డ్ నెంబర్ ల సహకారంతో గ్రామానికి ఎలాంటి లోటు రాకుండాచేయడానికి పనిచేస్తామని అన్నారు.అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మొట్ట మొదటి పని డ్రైనేజ్ వ్యవస్థ పునర్నిర్మాణకి శంకుస్థాపన చేసిన నేర్రపల్లి గ్రామ సర్పంచ్ గోడండ్ల హేమలత -శ్రీహరి, ఉప సర్పంచ్ వెలగ వేణుగోపాల్ రెడ్డి,వార్డ్ మెంబెర్స్ మేకల పద్మ,గుడ్డేటి అరుణ్ కుమార్ యాదవ్,కుత్తాడీ అఖిల, బద్దుల నర్సింహా యాదవ్, గోడండ్ల రేణుక-శ్రీను, దుబ్బాక బాలయ్య ,సెక్రటరీ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప భక్తి మార్గం జీవితానికి దారి చూపుతుంది - డాక్టర్ అజిత్



నేరేడ్ మెట్, డిసెంబర్ 27:**(నేటి శుభోదయ):** అయ్యప్ప స్వామి భక్తి, నియమం, శరణాగతి ప్రతి భక్తుడి జీవితానికి దారి చూపుతాయని సీనియర్ గురు స్వామి డాక్టర్ అజిత్ కుమార్ గట్టు అన్నారు. మండల పూజ సందర్భంగా నేరేడ్మెట్‌లోని శివ సాయి మందిరంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజా మహోత్సవాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో అయ్యప్ప పల్లకి సేవ, పడి పూజ, అన్నదానం భక్తిశ్రద్ధలతో సాగాయి. పూజలను పూజారి నటరాజ శర్మ గురుస్వామి నిర్వహించగా, సీనియర్ గురు స్వాములు కాంతారావు, శేఖర్, రాజశేఖర్ రెడ్డి సేవలందించారు. అన్నదాన కార్యక్రమాన్ని రాజు గురు స్వామి నిర్వహించగా, అల్పాహారాన్ని కృష్ణ కాంతారావు అడ్లూరి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించాయని డాక్టర్ అజిత్ తెలిపారు. మండల పూజల ద్వారా శాంతి, ఐక్యత, ఆత్మబలం లభిస్తాయని పేర్కొంటూ, భక్తులు స్వామి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, సేవకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని ఆందోళన




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 27 నేటి శుభోదయ: తమకు పాత పద్ధతిలోనే అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డెస్క్ జర్నలిస్టులు ఆందోళనకు దిగారు.ఈ మేరకు శనివారం నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద డీజేఎఫ్ టీ(ఉమ్మడి నిజామాబాద్ జిల్లా)శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా డెస్క్ జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రభుత్వం డెస్క్ జరల్నిస్టులకు అన్యాయం చేయాలని చూస్తోందన్నారు.ఇందుకోసమే జీవో 252ను తీసుకువచ్చిందని ఆరోపించారు.అక్రెడిటేషన్ కార్డు,మీడియా కార్డు పేరుతో జర్నలిస్టులను విడదీయాలని కుట్ర పన్నిందని మండిపడ్డారు.తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి మరీ రాత్రి సమయాల్లో పనిచేస్తున్న తమను ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విలేకరులు, డెస్క్ జర్నలిస్టులు కలిసి పనిచేస్తేనే జర్నలిజం అవుతుందన్నారు.కానీ సర్కారు మాత్రం వివక్ష చూపిస్తోందని,ఇది సరైనది కాదని పేర్కొన్నారు.జీవో 252ను రద్దు చేసి,పాత పద్ధతిలోనే అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు.టీయూడబ్ల్యూజే (143)మద్దతు డెస్క్ జర్నలిస్టుల ఆందోళనకు వివిధ జర్నలిస్టు సంఘాలు మద్దతు తెలిపాయి.టీయూడబ్ల్యూజే (143)తదితర సంఘాల నాయకులు డెస్క్ జర్నలిస్టులకు మద్దతుగా కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు.జర్నలిస్టులందరూ ఒకటేనని.. ప్రభుత్వం ఇలా విలేకరులు,డెస్క్ జర్నలిస్టులను విభజించి చూడడం సరికాదని పేర్కొన్నారు. జర్నలిస్టులను విభజించే కుట్రను మానుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో జర్నలిస్టులకు అన్యాయం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.వెంటనే 252 జీవోను సవరించి డెస్క్ జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయమై కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం ఇచ్చారు.కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జమాల్‌పూర్ గణేశ్,రామకృష్ణ, సుభాష్,పంచరెడ్డి శ్రీకాంత్,భూపతి,సీనియర్ జర్నలిస్టులు,డెస్క్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.




### జీవో 252ను వ్యతిరేకిస్తున్నాం..

డెస్క్ జర్నలిస్టులు చేపట్టిన నిరసనకు టీడబ్ల్యూజేఎఫ్ సంపూర్ణ మద్దతు తెలిపింది.ప్రభుత్వం జీవో 252ను విడుదల చేసిన నాటి నుంచి ఫెడరేషన్ వ్యతిరేకిస్తూ వస్తోందని యూనియన్ నాయకుడు రాంచందర్ తెలిపారు.ఈ విషయమై ఇప్పటికే ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు ఐ అండ్ పీఆర్ ఉన్నతాధికారులను కలిసి విన్నవించామని పేర్కొన్నారు.డెస్క్ జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామన్నారు.

## జూబిలీ వసంతాల ముగింపు సంబురాలకు సన్నాహాలు

### కరుణగిరిలో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో వేడుకల నిర్వహణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచవ్యాప్తంగా కతోలిక పోప్ 2025 సంవత్సరాన్ని జూబీలీ సంవత్సరంగా ప్రకటించి ఉత్సవాలు నిర్వహించగా ఖమ్మం మేత్రాసనం ఆధ్వర్యంలో ఆదివారం జూబిలీ వసంతాల ముగింపు సంబురాలను నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. ఖమ్మం మేతరాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం మూడు గంటలకు ఈ వేడుకలను నిర్వహించనున్నారు. సమస్త మానవాళి శ్రేయస్సు కొరకు ఒక మేలైన సమాజాన్ని నిర్మించి తద్వారా తారతమ్యాలు ,విభేదాలు, వైశామ్యాలు లేని బృహత్తరమైన సమాజాన్ని ఆవిష్కరించడానికి ఈ జూబిలీ వసంతాల వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు. సమాజంలో ప్రతి వ్యక్తి గౌరవప్రదంగా, ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని లక్ష్యంతో ఎంతోమంది అనాథలకు, పేదలకు,చెవిటి మూగవారికి ఎనలేని సేవలందిస్తూ తమ మానవత్వాన్ని చాటుతూ అలాగే పేదవారికి విద్యా వైద్య రంగాలలో సేవలందిస్తున్న ఖమ్మం మేత్రాసనం మరింత సేవాతత్పరతతో సేవలందించేందుకు జూబిలీ వసంతాల వేడుకను నిర్వహిస్తున్నట్లు బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ పేర్కొన్నారు.

## రేణుక నగర్‌లో మ్యాన్‌హెూల్ స్టిల్ట్ తో అవ్యవస్థలు పట్టించుకోని అధికారులు



నేరెడ్ మెట్, డిసెంబర్ 27:**(నేటి శుభోదయ):** మౌలాలి సర్కిల్ పరిధిలోని కాకతీయ నగర్ డివిజన్ రేణుక నగర్‌లో మ్యాన్‌హెూల్ శుభ్రపరిచిన అనంతరం వేసిన స్టిల్ట్‌ను వాటర్ వర్క్స్ సిబ్బంది తొలగించకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెల రోజులుగా ఈ విషయమై స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదని స్థానిక నాయకుడు ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మ్యాన్‌హెూల్ శుభ్రపరిచిన తర్వాత తీసిన చెత్తను రోడ్డుపైనే వదిలేయడంతో వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని తెలిపారు. అలాగే నిల్వగా ఉన్న మురుగు కారణంగా దోమలు పెరిగి, పరిసర ప్రాంతాల ప్రజలు పలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తక్షణమే స్టిల్ట్‌ను తొలగించి, రోడ్డు శుభ్రం చేయడంతో పాటు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణిపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతుండగా, వెంటనే చర్యలు తీసుకోకపోతే ఉద్యమానికి దిగుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# జీవో 252తో జర్నలిస్టుల హక్కుల హరణ సవరణ కోరుతూ మేడ్చల్ జర్నలిస్టుల నిరసన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27:(నేటి శుభోదయ): ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల హక్కులను కాలరాసే జీవో నెం.252ను తక్షణమే సవరించాలని టీయూడబ్ల్యూజే (హెచ్-143) మేడ్చల్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం, టీయూడబ్ల్యూజే (హెచ్-143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా జర్నలిస్టులు భారీగా తరలివచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బొమ్మ అమరేందర్, జిల్లా కార్యదర్శులు ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అక్రిడిటేషన్ కార్డులకు కోత విధించే జీవో 252 జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందన్నారు. లోపభూయిష్టమైన ఈ జీవో వల్ల మేడ్చల్ జిల్లా పరిధిలోని నియోజకవర్గ కేంద్రాలు, లక్ష జనాభా దాటిన పట్టణాల్లో అనేకమంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు నిలిచిపోయే పరిస్థితి ఉందన్నారు. గతంలో అమలులో ఉన్న జీవో 239ను యథావిధిగా కొనసాగించాలని, రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా జర్నలిస్టులకు సంబంధించిన సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. జర్నలిస్టులకు అందించాల్సిన ఆర్టీసీ బస్ పాస్‌కు సంబంధించిన స్పష్టమైన మార్గదర్శకాలను ప్రభుత్వం






తక్షణమే విడుదల చేయాలని కోరారు. ధర్నా అనంతరం జర్నలిస్టుల సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికు వినతిపత్రం సమర్పించారు. అక్రిడిటేషన్ కార్డుల కోత విధించవద్దని, జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కోరగా, అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల నివాస స్థలాల అంశంపై కలెక్టర్‌తో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు శివాజీ, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు సుగ్రీవుడు, మేడ్చల్ జిల్లా స్టాపర్స్, మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష-కార్యదర్శులు, రవిచంద్ర (దిశ), రామారావు (నమస్తే తెలంగాణ), హనుమంత్ రెడ్డి (విజయక్రాంతి), రచ్చ శ్రీనివాస్ (ఆంధ్రప్రభ), భరత్ కళ్యాణ్ (జనం సాక్షి), కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష-కార్యదర్శులు సుధీర్ మంకాల, కృష్ణారెడ్డి, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష-కార్యదర్శులు యాకయ్య, నాగరాజు, మల్కాజ్‌గిరి ప్రెస్ క్లబ్ అధ్యక్ష-కార్యదర్శులు బండారి జార్జ్ విల్సన్, గిరి గౌడ్, కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి కిరణ్ కుమార్, జవహర్ నగర్ ప్రెస్ క్లబ్, కీసర ప్రెస్ క్లబ్, మేడ్చల్ ప్రెస్ క్లబ్, షామీర్‌పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రమేష్ నేత, అల్వాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుక్క రవి, మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష-కార్యదర్శులు సోమయ్య, నాగభూషణ చారి, నవీన్ కుమార్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ అధ్యక్షుడు మురళీ యాదవ్, జిల్లా-నియోజకవర్గ నాయకులు అక్కల రాజు గౌడ్, పాండు గౌడ్ రాయుడు, బాపు కొలిపాక వెంకట్, బాన్సువాడ వెంకట్, ఎర్రోళ్ల బాబు, ఎర్రోళ్ల కృష్ణ, ఎర్రం పెంటయ్య, వీరెడ్ శివకుమార్, పిట్ల శివకుమార్, పాండురంగం, బిక్షపతి, యాకూబ్, శ్రీనివాస్, ప్రసాద్, రామకృష్ణ, బబ్బీ కాంత్, జవహర్ నగర్ నాయకులు గుమ్మడి వెల్లి సత్యనారాయణ, పోరండ్ల యాదగిరి, పెద్ది రమేష్, తుని రమేష్ చారి, తుటి శ్రీనివాస్, వెంకటకృష్ణ, లక్ష్మణ్, మధు, ప్రశాంత్, నరేష్ చారి, రాము, పురేందర్, శ్రీధర్, పందిరి శ్రీనివాసులు, కిట్టు, వంశీ, రాజు, రాజేందర్ కుమార్, నాగేందర్, అబ్దుల్, మల్లేష్, నర్ర శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్, సందీప్, శ్రీనివాస్, కనకయ్య, వెంకట్, కుమారస్వామి, నరేష్, జీఎన్ కిషోర్, మంద స్వామిదాస్, నవీన్ చారి, అరుణ్, శ్రీధర్, రామబ్రహ్మం, బుచ్చిరెడ్డి, మల్లేష్ గౌడ్, రఘు తదితర జర్నలిస్టులు, యూనియన్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పథమే ప్రభుత్వ నినాదం..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి






మాచర్ల మండలం: ఆర్ సి ఇన్చార్జి డిసెంబర్ 27 నేటి శుభోదయ: అభివృద్ధి పథమే కూటమి ప్రభుత్వ నినాదం అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. మండల పరిధిలోని నాగులవరం, కొప్పునూరు గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించి, నూతనంగా నిర్మించిన రూ. 8 లక్షల విలువ చేసే మినీ గోకులాల షెడ్లను ప్రారంభించారు. అలానే ఇరు గ్రామాల్లో రూ. 5 లక్షల చొప్పున రూ. 10 లక్షలు విలువ చేసే నూతన సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం గ్రామాల్లోని మౌలిక సదుపాయాల మెరుగుకు పాటుపడుతుందన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారనన్నారు ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రిటైర్ ఉపాధ్యాయుడు రామడుగు మారుతి అందరికీ ఆదర్శప్రాయుడు

### మంథని లో సన్మానంలో జూనియర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీరంభట్ల అంబరీష్



మంథని, డిసెంబర్-27 నేటి శుభోదయ: రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామడుగు మారుతి అందరికీ ఆదర్శప్రాయుడని జూనియర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీరంభట్ల అంబరీష్ అన్నారు. పెన్షనర్ల సంఘం జిల్లా సహ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మారుతీ ని శనివారం ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అంబరీష్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఎన్నో సమస్యలు ఉంటాయని వారి సమస్యలు పరిష్కరించడంలో మారుతి ఎంతో ఓపికతో ముందుంటున్నాడని కొనియాడారు. జిల్లా పెన్సినర్స్ సంఘం అధ్యక్షుడు ఎ నర్సింగరావు, రగొత్తంరెడ్డి, కొండెల మారుతి, రంగి నగేష్, కొల్లారపు శ్రీనివాస్, అవధాని మోహన్ శర్మ, మహావాది సతీష్ కుమార్, న్యాయవాది లోకే రాధాకిషన్ రావు, గట్టు నందు,శశిభూషణ్ కాచే, మేడగోని రాజమౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మంథని ఎమ్మార్వో మహమ్మద్ అరిఫోద్దీన్ కు సన్మానం

### చిన్న ఓదాల సర్పంచ్ నాగుల శారద రాజయ్య



మంథని, డిసెంబర్-27, నేటిశుభోదయ: మంథని మండలం లోని చిన్న ఓదాలా గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మంథని ఎమ్మార్వో మహమ్మద్ అరిపోద్దిన్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించిన చిన్న ఓదాల సర్పంచ్ నాగుల శారద - రాజయ్య, ఈ సందర్భంగా సర్పంచ్ కు ఎమ్మార్వో శుభాకాంక్షలు తెలిపారు.

## శ్యామ్ రావు తండాకు శాశ్వత విద్యుత్ పరిష్కారం







కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని నిడుదవెల్లి గ్రామపంచాయతీ శ్యామ్ రావు తండాలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. తండాకు నూతన విద్యుత్ లైన్ పనులకు గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ శనివారం శ్రీకారం చుట్టారు. ఇంతకుముందు తండాకు కేవలం కేబుల్ ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతుండటంతో తరచూ అంతరాయాలు ఏర్పడేవి. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శాశ్వత పరిష్కారానికి అవసరమైన రీ-కండక్టింగ్ వైర్ అందించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో నూతన విద్యుత్ లైన్ పనులు ప్రారంభమయ్యాయి. తండాలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుండటంతో, సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్‌లకు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్‌మన్ లక్ష్మయ్య, ఆపరేటర్ నరసింహ, యువకులు బోడ మల్లేష్, బద్దు నాయక్, శేఖర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చురుగ్గా కొనసాగుతున్న సీసీ రోడ్ల నిర్మాణం పనులు..

### పరిశీలించిన మండల తెలుగుదేశం నాయకులు



యాడికి డిసెంబర్ 27 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీ,రాఘవేంద్ర కాలనీ, పెద్ద పేట గ్రామంలో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు సిసి రోడ్ల నిర్మాణం పనులు దగ్గర ఉండి యాడికి తెలుగుదేశం పార్టీ నాయకులు పర్యవేక్షించడం జరిగింది. శరవేగంగా పనులను చేస్తున్న గుత్తేదారులు నంద్యాల రంగస్వామి ఈ రోడ్ల నిర్మాణం పనులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఆయా కాలనీలలో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారు. దీనిపట్ల ఆ కాలనీవాసులు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి పట్టణ అధ్యక్షుడు వెలిగండ్ల ఆదినారాయణ,మైనార్టీ అధ్యక్షుడు సుభాన్,మధురాజు,బాలం శ్రీనివాసులు,బేతపల్లి చంద్ర శేఖర్,బేతాళపల్లి ఆదినారాయణ,గొందిపల్లె రామకృష్ణ,జక్కలచెరువు హరి,ఉడుముల నాగేంద్ర,శంకర్, తదితరులు పాల్గొన్నారు..

## వెలుగు కార్యాలయంలో ఈ నారి, సి ఆర్ పీ ల ఎంపిక

### గ్రామైఖ్య సంఘాల మహిళలకు అవగాహన కల్పించిన అధికారులు






యాడికి డిసెంబరు 27 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : సెర్ప్ సీఈవో వాకాటి కరుణ ఆదేశాలతో ఈ నారి, సీ ఆర్ పీ ల ఎంపిక కార్యక్రమం స్థానిక వెంగమ నాయుడు కాలనీలోని వెలుగు కార్యాలయంలో సంబంధిత అధికారులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 సంఘాల లోపు ఉన్న గ్రామైఖ్య సంఘాలకు ఇద్దరు ఈ నారీ లు, 25 కంటే ఎక్కువ సంఘాలు ఉన్న ఒక ఈ నారీ, ఇద్దరు సి ఆర్ పి లు విధులు నిర్వర్తించేలా ఎంపిక చేసినట్లు తెలిపారు.కాగా మండలంలో ఉన్న 41 సంఘాలలో 25 లోపు 15 గ్రామ సంఘాలు, 25 కు పైగా 26 గ్రామ సంఘాలు ఉన్నాయన్నారు.సి ఆర్ పి లు నెలలో ఐదు రోజులు, రోజుకు రూ. 300 వేతనం తీసుకుంటూ గ్రామంలో వారి సంఘాల జీవనోపాధి గుర్తించి అవగాహన కల్పించాలన్నారు.అదే విధంగా ఈ నారీ లు తమ విధుల్లో భాగంగా 10 సంఘాలకు మన డబ్బులు, మన లెక్కలు ప్రక్రియ నిర్వహించవలసి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ అధ్యక్షురాలు నసీమా,ఏ పి ఎం చంద్రశేఖర్, సి సి లు సుధాకర్ రావు,మల్లికార్జున,లక్ష్మయ్య,పుల్లయ్య, పద్మావతి,ఎం ఎస్ ఏ ప్రియాంక, అనిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసి మహిళను అర్ధరాత్రి ఆప్కారి పోలీసుల నిర్బంధం పై ఐద్వా జిల్లా కమిటీ ఖండన



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): ఆదివాసి మహిళను ఒంటరిగా అర్ధరాత్రి ఆప్కారి పోలీసులు నిర్బంధించి సారాయి తరలిస్తుందన్న నెపంతో ఖాళీ సీసాలతో ఉన్న మహిళను చింతూరు ఆప్కారి స్టేషన్కు తీసుకువచ్చి చలిలో కూర్చోబెట్టి ఇబ్బందులకు గురి చేయటం తీరని అన్యాయమని ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ముర్రం రంగమ్మ శనివారం ఒక ప్రకటనలు తీవ్రంగా ఖండించారు. మహిళా పోలీసులు లేని సమయంలో ఒక ఆదివాసి మహిళను ఒంటరిగా పోలీస్ స్టేషన్లో ఉంచి విచారించటం ప్రజాస్వామ్యానికే అవమానకరమని ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఐద్వ మండల కమిటీ అధ్యక్షురాలు మాజీ జెడ్పిటిసి మొరం రంగమ్మ తెలిపారు గిరిజన సాంప్రదాయ ఆచారాల ప్రకారం శుభకార్యాలకు అశుభకార్యాలకు స్వయంగా సారాయి సాంప్రదాయంగా వారి చుట్టాలు కొందజేయటం సాంప్రదాయ బద్ధంగా పూర్వీకుల నుండి వస్తుందని అన్నారు ఆప్కారి చింతూరు వారి ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని చింతూరు డివిజన్ వ్యాప్తంగా నడుస్తున్న బెల్ట్ షాపులను అరికట్టడంలో మాత్రం చొరవ చూపడం లేదని ఆదివాసీల మనోభావాలను దెబ్బతీసే విధంగా మహిళలను స్టేషన్కు తీసుకువచ్చి ఇబ్బందులకు గురి చేయడం చాలా దారుణమని ఇటువంటి ఉపనరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె హెచ్చరించారు.


## పి.జి.ఆర్.ఎస్' వ్యవస్థను ప్రజలందరూ సద్వినియోగించుకోవాలి

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### టిడిపి కార్యాలయంలో ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే

### సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి

### సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే రాము



గుడివాడ, డిసెంబర్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ )ప్రజా సమస్యలు సత్వరం పరిష్కారం అయ్యేలా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు సమస్యలను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకొచ్చారు. న్యూ ఇందిరా నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య, పిన్నమనేని నగర్ లో వాటర్ పైప్ లైన్ సమస్యపై... స్థానికులు ఇచ్చిన అర్జీల మేరకు మున్సిపల్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము సమస్య పరిష్కార చర్యలు సూచించారు. పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకొచ్చి అర్జీలను అందజేశారు. ప్రతి అర్జీను పి.జి.ఆర్.ఎస్ లో నమోదు చేసి సత్వర పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని.... తనను కలిసిన వారికి ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ప్రజా వేదిక కార్యాలయంలో, ప్రజలు అందించే సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడ అభివృద్ధి, ప్రజా సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎం. ఇ. ప్రసాద్, తాసిల్దార్ కుమార్, మున్సిపల్ డి. ఇ. కరుణ్ బాబు,మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాత్రగడ్డ రవికుమార్,టీడీపీ నాయకులు రెడ్డి అప్పారావు,సమ్మెట బ్రహ్మాజీ,మున్సిపల్ ఎ. ఇ. శ్రావణ్, ఆర్డబ్ల్యుసి ఎ. ఇ.కిస్మత్ రాణి,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవులకు పెద్దపీట వేస్తుంది

### విలేకరులకు మార్చి లోపు ఇల్లు మంజూరు.





ఏన్కూరు, నేటి శుభోదయం:: కులాలకు మతాలకు అతీతంగా అందరూ ఆదరించే దేవుడు యేసు క్రీస్తు అని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శనివారం ఏన్కూరు మండల కేంద్రంలోని రైతు వేదికలు ఏర్పాటు చేసిన క్రిస్మస్ పండగ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవ సోదరులకు పెద్దపీట వేస్తుందని ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలని, క్రైస్తవులకు స్మశాన వాటికలో 10 కుంటల స్థలాన్ని కేటాయించాలని మండల అధికారులను ఆదేశించారు. మార్చి లోగా క్రైస్తవులకు ఇల్లు మంజూరు చేస్తామని, విలేకరులకు స్థలం ఉంటే మార్చి లోపు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. క్రైస్తవులకు కమ్యూనిటీ హాలు కట్టించి ఇస్తామని తెలిపారు. చర్చిలు ఎక్కడ కట్టుకున్న ఎవరు అభ్యంతరం చెప్పవద్దని స్పష్టం చేశారు. అందరూ అన్నదమ్ముల కలిసి మెలిసి ఉండాలని కోరారు .క్రైస్తవ సోదరుల సంక్షేమం కోసం అండగా ఉంటానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైరా ఏడిఈ కరుణశ్రీ, తాహసిల్దార్ శేషగిరిరావు, ఏన్కూరు ఎస్సై సంధ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, వేముల కృష్ణ ప్రసాద్, మేడ ధర్మారావు, కొప్పుల ప్రభావతి రెడ్డి, వాసిరెడ్డి నాగేశ్వరరావు, క్రైస్తవ సంఘం నాయకులు అద్భుత కుమార్, వివిధ గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించాలి



పులిచెర్ల, డిసెంబర్ 27,(నేటి శుభోదయ) :విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించాలని ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్య అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం ఎర్రపాపిరెడ్డిగారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఎంఈఓ లు సందర్శించారు. జనవరి 5 నుంచి జరుగు ఎఫ్ఏ 3 పరీక్షల సిలబస్ గురించి విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు. ఎర్ర పాపి రెడ్డి గారి పల్లె మోడల్ ప్రైమరీ స్కూల్ లో. విద్యార్థులకు 75 రోజుల ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా వివిధ దశలలో విద్యార్థులకు అమలు చేస్తున్న బోధన కార్యక్రమాన్ని గురించి అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. పలు రికార్డులను పరిశీలించి,రికార్డులు నిర్వహించవలసిన విధానంపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్యామల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో వైభవంగా మండల దీక్ష



పులిచెర్ల, డిసెంబర్ 27,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం, పులిచెర్ల – రొంపిచర్ల మార్గంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం సాయం సంధ్య వేళలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి. మరియు నవగ్రహాల. నవధాన్య ప్రవేశం 41 రోజుల మండల దీక్ష కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. వేద పండితులు ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు పూజలు చేశారు. ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు,కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దీక్ష కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో దిలీప్, రవికుమార్ ఆచారి, రమణారెడ్డి, శేఖర్, శశి రెడ్డి, మణి, భక్తాదులు పాల్గొన్నారు

## స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వార్మ్ బ్యాగుల పంపిణీ




**చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): అల్లూరి సీతారామరాజు జిల్లా,చింతూరు డివిజన్ పరిధిలోని పి.హెచ్.సి.ఎస్ సి.హెచ్. సి.ఎస్ మరియు ఐసిడిఎస్ కేంద్రాల్లో 500 వార్మ్ బ్యాగ్‌లు సమారిటన్స్ ఫర్ ద నేషన్ స్వచ్ఛంద సంస్థ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సి.ఆర్.ఎస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడింది. రూ.1 లక్షల వ్యయంతో ఈ ప్రాజెక్టును సమారిటన్స్ ఫర్ ద నేషన్ స్వచ్ఛంద సంస్థ అమలు చేసింది. ఈ సందర్భంగా సి.హెచ్.సి చింతూరు సూపరింటెండెంట్ డా. కోటిరెడ్డి మాట్లాడుతూ...చలికాలంలో గర్భిణీ మహిళలు,ప్రసూతి అనంతర తల్లులు మరియు చిన్నారులకు ఈ వార్మ్ బ్యాగ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఇలాంటి సి.ఎస్.ఆర్ కార్యక్రమాలు ప్రభుత్వ ఆరోగ్య సేవలకు బలాన్ని చేకూరుస్తాయని పేర్కొంటూ, హ్యుందాయ్ సంస్థకు మరియు సమారిటన్స్ ఫర్ ద నేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.**

# జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న జీవో 252 ను సవరించాలి..

**జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్,**
**ఎర్ర యాకన్న, అధ్యక్షులు,**
**ప్రెస్ క్లబ్, కూకట్ పల్లి.**
**హక్కుల సాధన కోసం కదం తొక్కిన**
**మేడ్చల్ జర్నలిస్టులు..!**
**జీవో 252 ను వ్యతిరేకిస్తూ**
**మేడ్చల్ కలెక్టరేట్ ముందు**
**టీయూడబ్ల్యూజే (హెచ్ 143) ధర్నా..!**
**సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్**
**విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం..!**
**రెండు కార్డుల విధానాన్ని స్వస్తి పలకాలి..**
**బొమ్మ అమరేందర్ ఉద్దండ వెంకట్,**
**కోల వెంకటేశ్వర్లు.**




సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ మేడ్చల్ జిల్లా, డిసెంబర్ 27, 2025.: ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే జీఓ నెం.252ను తక్షణమే




సవరించాలని టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ బృందం బొమ్మ అమరేందర్ ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం, టీయూడబ్ల్యూ-143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మేడ్చల్ జిల్లా జర్నలిస్టులతో కలిసి ఆందోళన ధర్నా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లాలోని, కుత్బుల్లాపూర్ కూకట్పల్లి,మల్కాజ్గిరి మేడ్చల్ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అక్రిడేషన్ కార్డులకోత విధించే జీవోలను, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తూ 252 జీవో తీసుకురావడం శోచనీయమన్నారు. లోప భూయిష్టమైన ఈ జీవో వల్ల మేడ్చల్ జిల్లా పరిధిలోని నియోజకవర్గ కేంద్రాల్లో, లక్ష జనాభా దాటిన పట్టణాల్లో అక్రిడేషన్ కార్డులకు కోత పడుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటికీ సంక్షేమ పథకాలు అమలు జరగడం లేదన్నారు. కొత్త జీవో వల్ల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో అనేకమంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడియేషన్ కార్డులు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. గతంలో అమలులో ఉన్న విధానాన్ని కొనసాగించాలని, జీవో 252 జర్నలిస్టుల జీవితాలకు గొడ్డలి పెట్టులాంటిదనీ , దీని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. పాత జీవో 239 యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అందించాల్సిన ఆర్టీసీ బస్ పాస్ కు సంబంధించిన స్పష్టమైన గైడ్ లైన్స్ ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా బొమ్మ అమరేందర్, ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు కోరారు.

ధర్నా అనంతరం జర్నలిస్టు సమస్యలపై మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు

అక్రిడేషన్ కార్డులతో పాటు జర్నలిస్టుల సమస్యలపై, రాష్ట్ర ప్రభుత్వానికి, మా సమస్యలను పరిష్కరించమని, మీ ద్వారా ప్రభుత్వానికి తెలుపవలసిందిగా వారు కోరారు. మేడ్చల్ జిల్లా జర్నలిస్టులను దృష్టిలో పెట్టుకుని అక్రిడేషన్ల కార్డులను కోత విధించవద్దని కోరగా అదన కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల నివాస స్థలాల విషయంలోనూ సాధ్యాసాధ్యాలను కలెక్టర్ కలెక్టర్ తో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని అదనపు కలెక్టర్భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు శివాజీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు సుగ్రీవుడు, మేడ్చల్ జిల్లా స్టాపర్స్, మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, రవిచంద్ర (దిశ,) , రామారావు (నమస్తే తెలంగాణ) , హనుమంత రెడ్డి (విజయ క్రాంతి), రచ్చ శ్రీనివాస్ (ఆంధ్రప్రభ),, భరత్ కళ్యాణ్ (జనం సాక్షి),కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సుధీర్ మంకాల, కృష్ణారెడ్డి, కూకట్పల్లి అధ్యక్ష కార్యదర్శులు యాకయ్య నాగరాజు మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు , బండారి జార్జ్ విల్సన్, గిరి గౌడ్ కాప్రా ప్రెస్ క్లబ్ కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి,కిరణ్ కుమార్, జవహర్ నగర్ ప్రెస్ క్లబ్ జవహర్ నగర్ ప్రెస్ క్లబ్, జవహర్ నగర్ ప్రెస్ క్లబ్ కీసర ప్రెస్ క్లబ్ కీసర ప్రెస్ క్లబ్ మేడ్చల్ ప్రెస్ క్లబ్ షామీర్పేట్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ నేత, అల్వాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుక్క రవి అల్వాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుక్క రవి, మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, సోమయ్య నాగభూషణ చారి,నవీన్ కుమార్, మల్కాజ్గిరి పార్లమెంట్ అధ్యక్షులు మురళి యాదవ్, జిల్లా నియోజకవర్గ నాయకులు,, అక్కల రాజు గౌడ్, పాండుగౌడ్ రాయుడు, నమస్తే తెలంగాణ బాపు కొలిపాక వెంకట్, బాన్సువాడ వెంకట్ ఎర్రోళ్ల బాబు ఎర్రోళ్ల కృష్ణ ఎర్రం పెంటయ్య వీరేడ్ శివకుమార్ పిట్ల శివకుమార్ పక్కనే పాండురంగం బిక్షపతి యాకూబ్ శ్రీనివాస్ ప్రసాద్,, రామకృష్ణ, బబ్బి కాంత్, జవహర్ నగర్ నాయకులు, గుమ్మడి వెల్లి సత్యనారాయణ, పోరండ్ల యాదగిరి, పెద్ది రమేష్,తుని రమేష్ చారి, తుటి శ్రీనివాస్ వెంకటకృష్ణ, లక్ష్మణ్, మధు, ప్రశాంత్ నరేష్ చారి, రాము పురేందర్ శ్రీధర్, పందిరి శ్రీనివాసులు, కిట్టు వంశీ, రాజు




రాజేందర్ కుమార్, నాగేందర్ అబ్దుల్, మల్లేష్ నర్ర శ్రీనివాసరెడ్డి శివకుమార్, సందీప్ శ్రీనివాస్, కనకయ్య, వెంకట్ కుమారస్వామి, నరేష్ జి ఎన్ కిషోర్ మంద స్వామి దాస్, నవీన్ చారి అరుణ్ శ్రీధర్ మే రోజు రామబ్రహ్మం బుచ్చిరెడ్డి మల్లేష్ గౌడ్ రఘు,,యూనియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల నడుమ, చీలిక చిచ్చు అవసరమా

**మా కార్డుల కోతతో మీకు మిగిలే కోట్లు ఎన్ని**
**252 జీవోను సవరించాలని, అర్హులైన**
**జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి**
**ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు జారీ చేయాలి**
**రెండు కార్డుల విధానం దేనికి**
**ప్రజాపాలన పేరుతో, జర్నలిస్టులకు శిక్ష ఎందుకు?**
**జీవో 252తో జర్నలిస్టుల హక్కుల హరణ సవరణ**
**కోరుతూ సిద్దిపేట జర్నలిస్టుల నిరసన కార్యక్రమం**




నేటి శుభోదయం సిద్దిపేట రిపోర్టర్ : ప్రజలకు–ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల హక్కులను కాలరాసే జీవో నెం.252 ను తక్షణమే సవరించాలని టీయూడబ్ల్యూజే (హెచ్–143) సిద్దిపేట జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్టు



ఫోరం, టీయూడబ్ల్యూజే (హెచ్–143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా జర్నలిస్టులు భారీగా తరలివచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు , జిల్లా కార్యదర్శులు , మాట్లాడుతూ, అక్రిడిటేషన్ కార్డులకు కోత విధించే జీవో 252 జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందన్నారు. లోపభూయిష్టమైన ఈ జీవో వల్ల సిద్దిపేట జిల్లా పరిధిలోని నియోజకవర్గ కేంద్రాలు, లక్ష జనాభా దాటిన పట్టణాల్లో అనేకమంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు నిలిచిపోయే పరిస్థితి ఉందన్నారు. గతంలో అమలులో ఉన్న జీవో 239ను యథావిధిగా కొనసాగించాలని, రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా జర్నలిస్టులకు సంబంధించిన సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. జర్నలిస్టులకు అందించాల్సిన ఆర్టీసీ బస్ పాస్‌కు సంబంధించిన స్పష్టమైన మార్గదర్శకాలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరారు. ధర్నా అనంతరం జర్నలిస్టుల సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ కే. హైమావతి కి వినతిపత్రం సమర్పించారు. అక్రిడిటేషన్ కార్డుల కోత విధించవద్దని, జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కోరగా, అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల నివాస స్థలాల అంశంపై కలెక్టర్‌తో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సిద్దిపేట అర్బన్, రూరల్ జర్నలిస్టులు హుస్నాబాద్ నియోజకవర్గ జర్నలిస్టులు, జర్నలిస్టుల యూనియన్ నేతలు సిద్దిపేట జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విరుపాక్షమ్మ ఆలయంలో వైభవంగా వార్షికోత్సవ పూజలు



పులిచెర్ల, డిసెంబర్ 27,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ విరుపాక్షమ్మ ఆలయం 14వ వార్షికోత్సవ మహోత్సవాలు, శ్రీ నాగదేవతల మొదటి సంవత్సరం వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మహోత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారికి హోమాలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. నాగదేవతలకు విశేష పూజలు జరిపారు అమ్మవారి భక్తి గీతాలు ఆలపించారు. ఆలయ ధర్మకర్తలు గురుస్వామి అరుణ దంపతులు, మల్లికార్జున హరిత దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని పూజలు చేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణిప్రకాష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని. నాగదేవతలను దర్శించుకున్నారు.

## ధనుర్మాసం దాసులకు పెద్ద పండగ

### ధనుర్మాసం భక్తి గీతాలు.




ఏన్కూర్, నేటి శుభోదయం:: ధనుర్మాసం సందర్భంగా ఏన్కూర్ మండల కేంద్రంలో దాసరి కాలనీలోని చిన్న రామాలయం లో శనివారం



సాయంత్రం ధనుర్మాసం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గోదాదేవి దాసులకు ఆడబిడ్డ కావడంతో భజన తో పాటు భక్తి గీతాలపన చేశారు. అన్ని మాసాలలో విశిష్టమైన మాసం ,వైష్ణవ సంప్రదాయానికి ప్రత్యేక మైనదని బూదూరి శేషయ్య తెలిపారు. చిన్నరామాలయంలో హరి కీర్తనలతో పాటు గోదాదేవి తిరుప్పావై పాశురాలు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యునిగా భూరం శంకర్ నామినేషన్




నేటి శుభోదయ హైదరాబాద్, డిసెంబర్ 27: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యునిగా అడ్వొకేట్ భూరం శంకర్ శనివారం బార్ కౌన్సిల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. బార్ కౌన్సిల్ కార్యదర్శి వి. నాగ లక్ష్మీ కి తన నామినేషన్ పత్రాలను ఆయన అందజేశారు. బార్ కౌన్సిల్ ఎన్నికలు జనవరి 30వ తేదీన జరుగనున్నాయి. ఈ నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. భూరం శంకర్ గత ఎన్నికలలో బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేసి విజయం సాధించారు. హైదరాబాద్ సిటి సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శిగా, అడ్వకేట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శిగా, అధ్యక్షులుగా న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేశారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## కరీంనగర్ పేరును ప్రపంచస్థాయిలో నిలిపిన ఘనత కొండూరిదే

### పార్టీలకు అతీతంగా సంఘాలను నడిపించిండ్లు

### కొండూరి వీడ్కోలు సభలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని/కరీంనగర్, డిసెంబర్-27 నేటి శుభోదయ:: 20ఏండ్లు డీసీసీబి చైర్మన్‌గా సేవలు అందించి



కరీంనగర్ పేరును ప్రపంచ స్థాయిలో తీసుకెళ్లిన ఘనత కొండూరి రవీందర్‌రావుకే దక్కిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో జరిగిన కొండూరీ రవీందర్‌రావు వీడ్కోలు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీసీసీబి చైర్మన్‌గా పని చేసిన రవీందర్‌రావు పార్టీలకు అతీతంగా సంఘాలను ముందుకు తీసుకెళ్లారని, ఆయన మొదటి చైర్మన్‌గా అయినప్పటి నుంచి వీడ్కోలు వరకు తాను రాజకీయాల్లోనే ఉన్నానని, ఆయనతో కలిసి పని చేసే అవకాశం రావడం ఆనందమన్నారు. సొసైటీలను బలోపేతం చేయడంతో రవీందర్‌రావు కృషి మరువలేనిదని, రాబోయే రోజుల్లో సైతం సంఘాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం గొప్పగాపనిచేయాలని ఆయన కోరారు.

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మంత్రి శ్రీధర్ బాబు

### కాంగ్రెస్ నాయకులు ఇందారపు అనిల్



**మంథని రూరల్, డిసెంబర్-27 నేటి శుభోదయ: మంథని మండలం నాగారం బస్టాండ్ నుండి కన్నాల వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు 2 కోట్ల 50 లక్షల నిధులు రహదారి విస్తరణకు,అలాగే కన్నాల నుండి మల్లేపల్లి వరకు నూతన రహదారి కోసం1కోటి 80 లక్షల నిధులు రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంజూరు చేయడం పై కాంగ్రెస్ నాయకులు ఇందారపు అనిల్ హార్షం వ్యక్తం చేశారు.**

## టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మినీ హెల్త్ కేర్ సెంటర్ కి భూమి పూజ




యాడికి డిసెంబర్ 27 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి ఆదేశాలతో మండలంలోని సంత మార్కెట్ వీధిలోని పశు



వుల ఆసుపత్రి సమీపంలో మినీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి తెలుగుదేశం నాయకులు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిని హెల్త్ సెంటర్ అంటే చిన్న పట్టణాలు, గ్రామాల్లో ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించే చిన్న ఆరోగ్య కేంద్రం లేదా స్మార్ట్ కియోస్క్, ఇది టెలిమెడిసిన్ ద్వారా డాక్టర్లతో సంప్రదింపులు, ముఖ్యమైన ఆరోగ్య పరీక్షలు (వైటల్స్ స్క్రీనింగ్) చేసి, తక్షణ ఆరోగ్య నివేదికలు, సలహాలు ఇస్తుంది. ఇవి ప్రాథమిక చికిత్స, ఆరోగ్య నివారణ, మరియు టెలికన్సల్టేషన్ ద్వారా ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తీసుకురావడానికి ఉద్దేశించినవి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, గొర్తి రుద్రమ నాయుడు, వేలూరి రంగయ్య, వెలిగండ్ల ఆదినారాయణ, ఆర్ శేఖర్, ఆర్ చిట్టి బాబు, నరసింహ చౌదరి,అనిత చౌదరి ,అసిస్టెంట్ ఇంజనీర్ వరప్రసాద్, జయలలిత సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

### అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసిన ఎంపీడీవో పాలకొండ మధుసూదన్ గౌడ్ కుటుంబ సభ్యులు



షాద్నగర్ నియోజకవర్గం మేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 27: షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అచ్చంపేట ఎంపీడీవో పాలకొండ మధుసూదన్ గౌడ్ కుటుంబ సభ్యులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ ఆవరణలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారిని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నాడ ప్రకాష్ గౌడ్, మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, గూనెల్లి రమేషప్ప, ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, జనార్ధన్ గౌడ్, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్, శంకర్ గౌడ్, ఆగిర్ శేఖర్, యాదగిరి, రఘునందన్ రెడ్డి, క్యాసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం

యాడికి డిసెంబర్ 27 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: దేశవ్యాప్తంగా భారత పౌరులను ఒక తాటికి తీసుకురావడానికి హిందూ సమ్మేళనం పేరుతో వివిధ రాష్ట్రాలలో, జిల్లాల్లోనూ జరిగే లక్షల సమ్మేళనంలో భాగంగా అనంతపురం జిల్లాలోని అరవింద్ నగర్ శివాలయం దగ్గర శనివారం ఉదయం 10:30 గంటలకి జోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. హిందూ సమ్మేళనానికి సభాధ్యక్షులుగా నాగేంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా అనంతపురం ఇస్కాన్ టెంపుల్ చైర్మన్ ప్రభు దామోదర్ గౌరంగ్ దాస్ ముఖ్య ఉపన్యాసకులుగా ఆంధ్రప్రదేశ్ ఆర్ఎస్ఎస్ చీఫ్ విజయాదిత్య ఉపన్యాసకులుగా సుధా మూర్తి నృత్య కళాశాల అధినేత పాల్గొని అన్నారు.సభాధ్యక్షులు నాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కుటుంబ వ్యవస్థ నిర్వేరమవుతుందని దీనికి కారణం ప్రధానమైనది మొబైల్ అని పెద్దలు పిల్లలు సమయం దొరికితే దాని ముంగిట ఉంటూ అందులో ప్రచారమయ్యేటువంటి విదేశీ సంస్కృతిగా సంప్రదాయాన్ని తెలియకుండానే మెదడులకు ఎక్కించుకుంటూ విలువైన సమయాన్ని కుటుంబంతో కాకుండా మొబైల్లో గడపడం చాలా బాధాకరమని తెలిపారు. ప్రతి





కుటుంబంలోనూ ప్రతి మనిషి కూడా ఉదయము సాయంత్రం వీలైన సమయంలో దగ్గర్లో ఉన్నటువంటి దేవాలయాన్ని సందర్శించి నుదుటన సింధూరం అని ధరించి హిందువుగా గర్వంగా జీవించాలని తెలిపారు నుదుటన సింధూరం సైంటిఫిక్ రీజన్ అని నాడీ వ్యవస్థ యొక్క చైతన్యాన్ని చేసేటువంటి బొట్టును అలంకరణగా మార్చేశారని అలా కాకుండా ప్రతి ఒక్కరు విధిగా సాంప్రదాయమైనటువంటి కట్టుబొట్టు ఉండాలని,ఇందుకు కుటుంబ వ్యవస్థలో ఉన్నటువంటి పెద్దలు మారుస్తూ వారి వారి పిల్లలకు నేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రచార విజయా ఆదిత్య ప్రసంగిస్తూ భారతదేశం సనాతన ధర్మాలకు ప్రపంచానికి విశ్వ గురువుగా ఉండేదని ప్రపంచ అంతట మానవులు ఆవిర్భావం నుంచే భారతదేశ ఎన్నో రంగాలలో అభివృద్ధి చెందుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు.పంచ పరివర్తన నినాదంతో భారతదేశ వ్యాప్తంగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘం కొన్ని లక్షల హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తూ భారతదేశ పౌరులకు దిశా నిర్దేశం తెలియజేస్తుందని తెలిపారు. ప్రస్తుతం విదేశీ పాశ్చాత్య దేశాల యొక్క సంస్కృతిని దిగుమతి చేసిన బ్రిటిష్ వారు 200 ఏళ్ళు పాలించిన భారతదేశంలో మిగిల్చి వెళ్లారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటికీ ఆ అనువాదం అనే అనుచరిస్తున్నామని బ్రిటిష్ వాళ్ళ కంటే ముందు మన హిందూ సాంప్రదాయాలు సనాతన ధర్మం ఎంతో గొప్పదని వ్యవసాయ, వైద్య ,వ్యాపార అన్ని రంగాలలో భారతదేశం ప్రపంచానికి ఒక విశ్వ గురువుగా ఉండేదని అయితే కొన్ని వందల సంవత్సరాల ఇతర దేశాల యొక్క పాలనలో మన సనాతన ధర్మం కిందికి పడిపోయేలా చేశారని తిరిగి భారత దేశంలో సనాతన ధర్మాన్ని హిందుత్వాన్ని నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. పంచ పరివర్తన నినాదంతో ఆర్ఎస్ఎస్ హిందూ సమయాన్ని కొన్ని కోట్లాదిగా నిర్వహిస్తుందని, ప్రతి ఒక్క హిందువు బంధువు అందులో పాల్గొని చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. వక్త సుధా మూర్తి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో భారతదేశ వ్యాప్తంగా సనాతన ధర్మాన్ని సాంప్రదాయాన్ని ఒక ఉనికిలో ఉంటుందంటే కేవలం అది రాష్ట్రీయ స్వయంసేవక సంఘ మాత్రమే అని వీరితో పాటు కొన్ని హిందూ ఆధ్యాత్మిక సంస్థలు పనిచేస్తున్నాయని తద్వారా భారతదేశం ఇప్పటికీ సంస్కృతిక కార్యక్రమాలు పట్ల ప్రజలకు గౌరవాన్ని ఇంకా నిలిచి ఉన్నాయని, ప్రతి ఒక్క భారతీయ పౌరులు ఉపాధ్యాయ దేశ సంస్కృతి విడనాడి వీలైనంత సమయం కుటుంబంతోను, స్నేహితులతో గడపాలని పిలుపునిచ్చారు.అనంతపురం ఇస్కాన్ టెంపుల్ చైర్మన్ ప్రభు దామోదర్ గరంగుదాస్ మాట్లాడుతూ ఊరిలో ఉన్న దేవాలయాలు వెళ్లకుండా ఎక్కడో కొన్ని వేల కిలోమీటర్లు ఉన్న



దేవాలయాల సందర్శిస్తూ ఆత్మానందం పొందుతున్నారని తద్వారా వీధిలో ఉన్నటువంటి ఆదాయాలు నిరాధారణకు లోనవుతూ ఆ ప్రదేశంలో భక్తి భావం తగ్గేలా చేస్తుందని ప్రతి ఒక్కరు విధిగా తమ వీధిలో ఉన్నటువంటి దేవాలయాలకు ఉదయం సాయంత్రం లేదా వారానికి ఒక్కసారి అయినా వెళ్లాలని సూచించారు.కుటుంబంలో తల్లిదండ్రులు బాధ్యత చాలా ప్రధానమైనది అని వారు ఏవైతే అలవాట్లు ఉన్నాయో పిల్లలు అవి చూసి నేర్చుకుంటారని కనుక వీలైనంతవరకు సాంస్కృతిక సంప్రదాయాల అలవర్చుకుంటూ భగవద్గీత, భారతం రామాయణం లాంటి మహా పురాణాలు ప్రతిరోజు చదవడం వల్ల వారి వారి పిల్లలు దాన్ని, విధిగా వారు కూడా అవలంబించుకుంటారని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం(ఆర్ఎస్ఎస్) రాయలసీమ సభాధ్యక్షులుగా ముఖర్జీ అనంతపురం జిల్లా, అధ్యక్షులు సుబ్రమణ్యం, నగర అధ్యక్షులు లలిత్ ప్రసాద్, ట్రెజరర్ గా రాజగోపాల్ అరవింద్ నగర్ విభాగ నాయకులు నాగరాజు తో పాటుగా వందల మంది ఆర్ఎస్ఎస్ నాయకులు మరియు వేలాదిమంది యువతి, యువకులు ప్రజలు పాల్గొన్నారు...

## రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కీలక తీర్మానాలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 27 నేటి శుభోదయ: రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తే,ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు.ఈ దిశగా పాఠశాలలు,కళాశాలల విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాల ద్వారా చైతన్యపర్చేందుకు కృషి చేయాలన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన శనివారం రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది.నేషనల్ హైవే అథారిటీ,ఆర్ అండ్ బి,రవాణాశాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్యారోగ్యం,






మున్సిపల్ తదితర శాఖల అధికారులతో పాటు రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు,రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షించారు.తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ప్రాంతాల గురించి,ప్రమాదాలకు గల కారణాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించి కీలక తీర్మానాలు చేశారు.ప్రమాదాలను నిలువరించేందుకు ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం లైన్ డిపార్ట్ మెంట్స్ కు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో,సమిష్టిగా కృషి చేయాలన్నారు.జనవరి 01 వ తేదీ నుండి చేపట్టనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు అమలు చేయాలన్నారు.అవి ప్రజలకు చేరేవిధంగా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ,పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు.అతి వేగం,తాగి వాహనాలు నడపడం,సీట్ బెల్ట్,హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ విద్యార్థులకు,వాహన డ్రైవర్లకు,ప్రజలకు అవగాహన పెంపొందేలా హోర్డింగ్ లు,సినిమా స్లైడ్స్,సోషల్ మీడియా,ఎఫ్.ఎం రేడియో,లోకల్ చానెల్స్,డిజిటల్ డిస్ప్లే తదితర సాధనాల ద్వారా విరివిగా ప్రచారం నిర్వహించాలని అన్నారు.బ్లాక్ స్పాట్లుగా గుర్తించబడిన ప్రదేశాలలో తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు.ఎక్కడ ప్రమాదం జరిగినా,అందుకు గల కారణాలపై పూర్తిస్థాయిలో పరిశీలన జరపాలని,తద్వారా అలాంటి చోట్ల మరోమారు ప్రమాదాలు జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు.ముఖ్యంగా రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించి,ఎత్తుపల్లాలు,గుంతలు ఉంటే వాటిని చక్కదిద్దాలని, బారికేడ్లను అమరుస్తూ,అవసరమైన చోట రాత్రి వేళల్లో తగిన వెలుతురు ఉండేలా కూడళ్ళ వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.క్రమం తప్పకుండా సమావేశాలను నిర్వహిస్తూ,ప్రమాదాల తీవ్రతను నిలువరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని,తద్వారా ఎన్నో విలువైన నిండు ప్రాణాలను కాపాడగల్గుతామని అన్నారు.అధికారులు అంకితభావంతో కృషి చేస్తూ నిజామాబాద్ ను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.అనంతరం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది.మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి,ఇకముందు అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించు కోవాలని సూచించారు.ఈ సమావేశాలలో అదనపు కలెక్టర్ అంకిత్, అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ దుర్గాప్రమీల,ఎం.వీ.ఐ శ్రీనివాస్,ఆర్ అండ్ బీ ఎస్.ఈ సర్దార్ సింగ్,ఈ.ఈ ప్రవీణ్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్,డీ.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ,రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్సా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలపై పోలీసు వారి సూచనలు పాటించాలి

### ఇంచార్జీ పోలీస్ కమిషనర్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 27 నేటి శుభోదయ: నిజామాబాద్ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నూతన సంవత్సర వేడుకల సందర్బంగా మత్తులో రోడ్లపై వేగంగా,ఇష్టారాజ్యాంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదు.ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ పోలీసులు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అప్రమత్తమై పక్క కార్యాచరణతో రంగంలోనికి దిగుతున్నారు.నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమిషనర్ ఎం.రాజేష్ చంద్ర,ఐ.పి.యస్,హెచ్చరించారు. ఎక్కడకూడా పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదు.ఫామ్ హౌస్,క్లబ్స్,గేటేడ్ కమ్యూనిటీలో అనుమతిలేకుండా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదు. వాటిని కూడా పరిమితి మించకుండా సౌండ్ వాడరాదు.ప్రజలను భయాందోలనకు,ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్,ఆర్కెస్ట్రా,సౌండ్ సిస్టమ్,అత్యధిక మొతాదులో గల సౌండ్ సిస్టమ్(డి.జె)ఏర్పాట్లు నిషేధించడం జరిగింది.ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు,అనారోగ్యంతో బాధపడుతున్నవారికి ప్రాణాలకు ముప్పువాటిల్లే అవకాశంగలదు.**

### ట్రాఫిక్ నిబంధనలు:

నిజామాబాద్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్,ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలను ఎక్కువ నిర్వహించే అవకాశం ఉంటుంది.కావున ఈ వేడుకల సందర్భంగా ప్రతీ వాహనాదారుడు తూ.చ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోనున్నారు.నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో ట్రాఫిక్ నియమాలు,నిబంధనలు అమలు తీరును మరింత పటిష్టంగా అమలుపర్చాల్సి ఉంటుంది.ప్రధాన జంక్షన్లలో డ్రంకన్ డ్రైవ్,రోడ్లపై గస్తీ నిర్వహించడం జరుగుతుంది.

### స్పెషల్ పార్టీలు:

అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నాము.డ్రంక్ అండ్ డ్రైవ్ సందర్భంగా ఫోటో గ్రాఫి,వీడియో గ్రాఫీలు తీసిన తర్వాత వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని,పోలీస్ వారి నిబంధనలు ఎవ్వరయిన అతిక్రమించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

### పోలీస్ వారి సూచనలు:

1) బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం 2) మైనర్లు,యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది.కావున తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దు.పట్టుబడితే మైనరు పై,వాహనం యాజమానిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. 3) త్రిబుల్ రైడింగ్,సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేయనున్నారు.. 4) అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి.కావున నెమ్మదిగా నడపాలి. 5)మద్యం తాగి వాహనాలు నడపొద్దు.జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తాము. 6) గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం,వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదు.. గమనిక: జిల్లా ప్రజలు పైన తెలియ జేయబడిన నిబంధనలు తప్పకుండా పాటిస్తూ సంబంధిత పోలీస్ వారికి సహకరించ గలరని మా మనవి.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీల్లో పాల్గొన్న

## రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్





రాజేంద్రనగర్ నేటిశుభోదయ: సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. 7 వ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీలు 3 వ రోజు అత్తాపూర్ రాంబాగ్ గ్రౌండ్లో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ హాజరై ప్రారంభించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారకార్థం నిర్వహిస్తున్న 7 వ రాష్ట్ర స్థాయి కుస్తీ (మల్లయుద్ధం) పోటీలు 2025 డిసెంబర్ 26న ప్రారంభమయ్యాయని వివరించారు. ఈ పోటీల్లో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 350 మంది మల్ల యోధులు (కుస్తీ క్రీడాకారులు) తమ ప్రతిభను చాటుకుంటున్నారని తెలిపారు. సర్దార్ పటేల్ జయంతి, ఆయన స్మారకార్థం ఏటా ఈ పోటీలను నిర్వహిస్తుంటారని వివరించారు. ఈ ఏడాది కూడా క్రీడాకారులను ప్రోత్సహించడానికి భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారని వివరించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల క్రీడాకారులకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ఈ వేదిక ఉపయోగపడుతుందన్నారు. ఈ క్రీడా పోటీలు యువ క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, భారతీయ సంప్రదాయ క్రీడ అయిన కుస్తీని భవిష్యత్తు తరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో నారగూడెం మల్లారెడ్డి, గొరిగే రాజు, మోంద్ర కొమురయ్య, పి.మల్లేష్ యాదవ్, నరేందర్ రెడ్డి, మహాలింగం గౌడ్, ఎస్. బీ.హరినాథ్, కే. సోల్కర్ రెడ్డి, లకన్, భాస్కర్ రెడ్డి,పి. ఎస్.మల్లారెడ్డి, బీ.శ్రీనివాస్ యాదవ్, యం.బాలు, శ్రీకాంత్, పవన్ భారతి, శివ, సాబాధ విజయ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, రవికాంత్ రెడ్డి, ఎస్.వెంకటేష్, పి.సందీప్ ముదిరాజ్, కే.దేవేందర్, కే.సత్యం, వంశీ యాదవ్, హరికిషన్, విజయ్ రావుత్, కాకులారం కృష్ణ, లింగం, రుకేష్ ఉమా హల్లలే విజయ్, అల్లి శివ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.





# గుండెపోటుతో ట్రాక్టర్ డ్రైవర్ బొల్లికొండ వెంకటేశ్వర్లు మృతి

## మృతుడి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పిన నూతన సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి



తిరుమలయపాలెం డిసెంబర్ 27 (నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలంలో జూపెడ గ్రామానికి చెందిన బొల్లికొండ వెంకటేశ్వర్లు (52)వయస్సు గుండెపోటుతో హఠాత్తుగా మరణించారు. చిన్న సన్న కారి రైతు తన సొంతంగా ఒక ట్రాక్టర్ కొనుక్కొని జీవనాన్ని గడుపుతున్నాడు. జూపెడ రైతాంగ పొలాలు మరియు దుక్కులు నిత్యం రైతులతోనే ఉండేవాడు. జూపెడ గ్రామంలో 20పై ట్రాక్టర్లు ఉండేవి. కానీ రైతాంగం వెంకటేశ్వర్లు ట్రాక్టర్ కోసం 65% రైతులు ఎదురుచూసే వాళ్లు కానీ ఈరోజు మధ్యాహ్నం2:45 ప్రాంతంలో పొలము దున్నిన తర్వాత ట్రాక్టర్ పక్కకు పెట్టి వేసి నీళ్ల కోసం వెళ్లి నీళ్లు తాగి వరం మద్దెలకు రాగానే అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికి అక్కడే వెంటనే తన ప్రాణం విడిచారు. బొల్లి కొండ వెంకటేశ్వర్లు మరణ వార్త విన్న జూపెడ గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి వెంటనే వెళ్లి ఆ కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బొల్లికొండ వెంకటేశ్వర్లు చాలా మంచి వ్యక్తిని మంచి డ్రైవర్ రైతు అని అన్నారు. జూపెడ గ్రామ ప్రజలందరూ వెంకటేశ్వర్లు మృతదేహాన్ని చూసి కంటతడి పెట్టుకున్నారు.



# స్వామియే శరణమయ్యప్ప

## ఎస్ బి పల్లి లో వైభవంగా అయ్యప్ప స్వామి పల్లకి సేవ

## స్వామివారి సేవలో పాల్గొన్న సర్పంచ్ యం.సుమిత్ర మల్లారెడ్డి

## అన్నదాన ప్రభు:- సింగిరెడ్డి హైమావతి జగన్మోహన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 27: కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లిలో ఎక్కడ చూసినా నీవే అయ్యప్ప సర్వంతర్యామి నీవే అయ్యప్ప అంటూ..ఎస్ బి పల్లిలో మారుమోగింది. కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లి లో గ్రామంలో అయ్యప్ప స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్లకి సేవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ యం.సుమిత్ర మల్లారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేసి స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్నారు.అన్నదాన ప్రభువుల సింగిరెడ్డి హైమావతి జగన్మోహన్ రెడ్డి గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జల్లేపల్లి గ్రామ ప్రజలందరికీ ఆహ్వానం ....

## కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం



**తిరుమలాయపాలెం డిసెంబర్ 27 (నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు గ్రామ ప్రజలందరికీ ఆహ్వానం పలుకుతున్నాము. రేపు అనగా 28.12.2025 న కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జల్లేపల్లి లో రేపు ఉదయం 10.30.గంటలకు బస్టాండ్ సెంటర్ లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమాంలో గ్రామ ప్రజలందరూ పాల్గొని జెండా ఆవిష్కరణను విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతూ మీ. పొట్ల కిరణ్ కుమార్ జల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు**

# ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప

## నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో మహ పడిపూజ కార్యక్రమం

## మాజీ ఎమ్మెల్యే శ్రీ చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 27 : షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండల పరిధిలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు హాజరయ్యారు.. అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు.. అనంతరంఈ మాజీ ఎమ్మెల్యే శ్రీ చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి భక్తులకు ధైర్యం, శాంతి, నియమనిష్ఠలతో ఉండి అయ్యప్ప మాల ధరించడం ఎంతో పుణ్యం అని అన్నారు.. ఇలాంటి పవిత్రమైన పూజలో పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు.. ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో అయ్యప్ప మాల ధరించిన స్వాములతో పాటు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఆనందం అభివృద్ధి పొందాలని ఆ అయ్యప్ప స్వామిని వేడుకున్నట్టు తెలిపారు.. అదేవిదంగా గిరీష్ నాయర్ గురుస్వామి ఆశీస్సులు తీసుకున్నారు, గురుస్వామి గారు మాజీ ఎమ్మెల్యే గారిని శాలువతో సన్మానించారు.. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు పూజలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గురు స్వాములు లక్ష్మయ్య యాదవ్ స్వామి, హరిజీవన్ స్వామి, అశోక్ గౌడ్ స్వామి, కుమారస్వామి గౌడ్ స్వామి, బంటారం సుదర్శన్ గౌడ్ స్వామి, నర్సింమా స్వామి మరియు సిద్దాపూర్ శేఖర్ రెడ్డి, వంకాయల రాంరెడ్డి, తుమ్మల నరసింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మాగ్నెట్ స్కూల్‌లో అంగరంగ వైభవంగా 'ఫుడ్ ఫెస్టివల్'

## చిన్నారుల వంటకాలు అమోఘం..

## తల్లిదండ్రులకు ఆటల పోటీలు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 27 : స్థానిక మాగ్నెట్ పాఠశాల ఆవరణలో శనివారం విద్యార్థుల నైపుణ్యాన్ని చాటిచెప్పే విధంగా నిర్వహించిన 'ఫుడ్ ఫెస్టివల్' సందడిగా సాగింది. చిన్నారులు స్వయంగా తయారు చేసిన రకరకాల సాంప్రదాయ, ఆధునిక వంటకాలు అతిథులను కట్టిపడేశాయి. ?విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించడమే కాకుండా, వాటి ప్రాముఖ్యతను వివరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను చిన్నారులు ప్రదర్శనల ద్వారా వివరించారు. ఈ ప్రదర్శన చూసేందుకు పట్టణంలోని పుర ప్రముఖులు, విద్యావేత్తలు భారీగా తరలివచ్చారు.?కేవలం విద్యార్థులకే కాకుండా, వారి తల్లిదండ్రుల కోసం కూడా పాఠశాల నిర్వాహకులు ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ?ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ.. చదువుతో పాటు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వారు ధన్యవాదాలు తెలిపారు.?విద్యార్థుల సందడి, తల్లిదండ్రుల కేరింతలతో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఎమ్మెల్యే ను సన్మానించిన గ్రామస్తులు

## పంతం నెగ్గించుకున్న శివరాంపల్లివాసులు

## శివరాంపల్లిని రాజేంద్రనగర్ డివిజన్ లో కలిపిన అధికారులు

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



రాజేంద్రనగర్ నేటి శుభోదయ: జీహెచ్ఎంసీ డివిజన్ ల విభజనలో శివరాంపల్లిని సులేమాన్ నగర్ డివిజన్ లో కలపడాన్ని వ్యతిరేకించిన గ్రామస్తులు ఎట్టకేలకు పంతం నెగ్గించుకున్నారు.శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ వివిధ నుంచి తొలగించి రాజేంద్రనగర్ డివిజన్ లో కలపాలంటూ 300 లకు పైగా ఫిర్యాదులు రావడంతో అధికారులు శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ డివిజన్ నుంచి తొలగించి రాజేంద్రనగర్ డివిజన్ లోకి అధికారులు కలిపారు. శివరాంపల్లిని రాజేంద్రనగర్ లో కలపడాన్ని స్వాగతించారు. శివరాంపల్లి గ్రామాన్ని రాజేంద్రనగర్ లో కలపడానికి సహకరించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో షాగా ప్రతాపరెడ్డి, రాగిశెట్టి యాదిరెడ్డి, పెండ్యాల చంద్రమోహన్, పడమటి శ్రీధర్ రెడ్డి, మాదురి ప్రభాకర్ రెడ్డి, బండారి శంకర్, దాసరి రమేష్, జీవన్ దాస్, సత్యనారాయణ రెడ్డి, సంజీవరెడ్డి, సదాల నరేందర్ రెడ్డి, చెన్నా రెడ్డి, రణధీర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, మోహన్ రావు,రామకృష్ణ లు ఉన్నారు.

# మా గ్రామంలో బెల్ట్ షాపులు రద్దు చేయాలి

## చిలుకూరు గ్రామ ప్రజలు



**(నేటి శుభోదయ):** మధిర మండలం చిలుకూరు గ్రామంలో బెల్ట్ షాపుల్లో వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చిలుకూరు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి ఎక్సైజ్ ఎస్సై సి జనార్దన్ రెడ్డి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ గ్రామంలో మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని మద్యం బాటిళ్లపై స్టిక్కర్లు లేకుండా ఆంధ్రా నుండి మద్యం తీసుకువచ్చి చిలుకూరు గ్రామంలో అమ్ముతున్నారని ఈ మందు వల్ల గ్రామంలో ప్రతిరోజు అల్లర్లు జరుగుతున్నాయని ఈ అల్లలను అరికట్టాలంటే వెంటనే మద్యం అరికట్టాలని డిమాండ్ చేశారు. గ్రామంలో బెల్ట్ షాపులు పట్ల అనేక సందర్భాల్లో అధికారులకు పోలీసు వారికి ఎక్సైజ్ శాఖ వారికి విన్నవించినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని కాబట్టి ఈరోజు మహిళలు పనులన్నీ వదులుకొని ఎక్సైజ్ కార్యాలయం ఎదుటకు వచ్చి ఆందోళన చేయాల్సి వచ్చిందని అన్నారు. ఈరోజునుండి బెల్ట్ షాపులను రద్దు చేయకపోతే రేపటి నుండి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు సవరం వెంకటేశ్వర్లు నిడమానూరి సంగమేశ్వర రావు లగడపాటి వెంకయ్య వీరబాబు కృష్ణ శేషగిరి నిడమానూరి సత్యం చాట్ల రమేష్ చాట్ల దాసు జానపాటి తిరుపతిరావు మల్ల వెంకట రామ మల్ల వెంకట్ రావమ్మ రేగమూడి రాణి నిడమానూరి రాజ్యలక్ష్మి రాజేశ్వరి రాయల లలితమ్మ పిక్కిలి వెంకట్ రావమ్మ కృష్ణ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో లయన్స్ క్లబ్ గవర్నర్ పూజలు



వైరా నేటి శుభోదయ: వైరాలోని శ్రీ హరిహరసుత అయ్యప్ప క్షేత్రంలో గత 41 రోజులుగా అయ్యప్ప స్వాములకు నిత్యఅన్నదానకార్యక్రమం( బిక్ష )కార్యక్రమంలో జిల్లా గవర్నర్ మదన్ మోహన్ రేపాల దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఆలయాలు పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ అయ్యప్ప క్షేత్రం కమిటీ వారి ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలు పైగా అయ్యప్ప స్వాములకు భక్తులచే ఈ అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టటం ఒక అద్భుతమైన కార్యక్రమం అని పేర్కొన్నారు ఒకే చోట శ్రీరాముడు సాయినాధుడు ఆంజనేయ స్వామి అయ్యప్ప స్వామి మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి కొలివై భక్తులకు దర్శనం ఇవ్వడం మహత్తర కార్యక్రమాన్ని ఆయన అన్నారు అనంతరం అయ్యప్ప క్షేత్రం వారి కమిటీ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ వైరా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు మదన్మోహన్ రేపాల దంపతులను ఘనంగా ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ లయన్స్ సభ్యులు లగడపాటి ప్రభాకర్ రావు ఉంద్రు శ్యాంబాబు గజ్జల కృష్ణమూర్తి గజ్జలమణి మరియు ఆలయ కమిటీ శాశ్వత సభ్యులు పెనుగొండ రామారావు రంగా జనార్దన్ రావు పోట్రెడ్డి వెంకటేశ్వర్లు రంగా సత్యనారాయణ ఎంద్రపూడి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు







# పి.ఎం.పి.ల సేవలు వెలకట్టలేనివి

## 63 వసంతాల వేడుకలో ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రశంసలు

శ్రీకాకుళం,డిసెంబరు 27: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించడంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ (పి.ఎం.పి) పాత్ర మరువలేనిదని, 63 ఏళ్లుగా నిరంతరాయంగా అసోసియేషన్ సేవలు అందించడం గొప్ప విషయం" అని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ కొనియాడారు. స్థానిక పి.ఎన్. కాలనీలోని తన్మయి కళ్యాణ మండపంలో జిల్లా అధ్యక్షులు వండాన శిమ్మన్న ఆధ్వర్యంలో నిర్వహించిన అసోసియేషన్ 63వ వసంతాల వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతగా యువతకు అవయవదానం, క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించడం సూర్తిదాయకమన్నారు. పి.ఎం.పి అసోసియేషన్‌తో తనకు విడదీయరాని అనుబంధం ఉందని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అసోసియేషన్‌కు సొంత భవనం ఏర్పాటు చేసే అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడుల ద ృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. పి.ఎం.పి.లు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సాంకేతిక సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడమే కాకుండా, వ్యక్తిగతంగా రాష్ట్ర నాయకత్వంతో చర్చించి సత్వర పరిష్కారం లభించేలా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్ కార్యాచరణలో అసోసియేషన్ కార్యకలాపాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ వేడుకలో పి.ఎం.పి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మీనారాయణ, కోశాధికారి ఎ. ఆదినారాయణ, ఉపాధ్యక్షులు మరియు జాయింట్ సెక్రటరీ సిహెచ్. రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు డాక్టర్ కె. భరద్వాజ్, డాక్టర్ ఎం. వెంకటరమణ, డాక్టర్ ప్రదీప్ వెంట్రపతి, కె. జనార్ధనరావు, డాక్టర్ వాసు, కవ్వాది సుశీల, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరసవల్లికి 'సప్తమి' శోభ

## భక్తులకు అసౌకర్యం కలగనివ్వం -ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం,డిసెంబరు 27: జనవరిలో జరగబోయే రథసప్తమి వేడుకలకు దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా అరసవల్లి పరిసర ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని, ముఖ్యంగా రహదారులు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం మున్సిపల్ కమిషనర్, ఇంజినీరింగ్, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి అరసవల్లి అనుబంధ కాలనీల్లో ఆయన విస్త ృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి, భక్తుల రాకపోకలకు వీలుగా మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో భాగంగా కొయ్యన కన్నయ్య కాలనీ, తెలుగు ముసలయ్య కాలనీ, కామేశ్వర్ నగర్ తదితర ప్రాంతాల్లో నిలిచిపోయిన కాలువల పనులు, దెబ్బతిన్న రహదారులను ఎమ్మెల్యే పరిశీలించారు. వెంటనే పూడికతీత పనులు చేపట్టి, రహదారులను ఆధునీకరించాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీని ద ృష్టిలో ఉంచుకుని నూతన అనుసంధాన రహదారుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అనంతరం అరసవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మెరుగైన వసతులు కల్పించాలని, ఆసుపత్రి చుట్టూ రక్షణ గోడ నిర్మించాలని సూచించారు. కామేశ్వర్ నగర్‌లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తక్షణమే సరిచేయాలని, ఉత్సవాల వేళ విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని శానిటేషన్ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించి, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు, ఇంజినీర్లు, హెల్త్ ఆఫీసర్, స్థానిక కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అందజేత

శ్రీకాకుళం,డిసెంబర్ 27: పోస్ట్ కోవిడ్ తర్వాత వచ్చే పరిణామాల్లో ఎక్కువగా శ్వాసకోశకు సంబంధించి సమస్యలు ఎదురవుతున్నాయని, ఆయా బాధితులను కాపాడటానికి పెద్ద వపేటకు చెందిన యాక్షన్ ఇన్ రూరల్ టెక్నాలజీ అండ్ సర్వీసెస్ సంస్థ ద్వారా డైరెక్టర్ నూక సన్యాసిరావు సుమారు 10 లక్షలు పైబడి విలువచేసే ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి శనివారం అందజేశారు. ఈ సందరరేగా చైర్మన్ నూక సన్యాసిరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు పెరుగుతున్నాయని ఆయా బాధితులను కాపాడుకోవడానికి తక్షణముగా ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ ఉపయోగపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు పి. జగన్మోహన్ రావు, రెడ్ క్రాస్ ప్రతినిధులు కె. సత్యనారాయణ, పి. చైతన్య కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 31నే ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, డిసెంబర్ 27: ఈ నెల 31వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జనవరి 1వ తేదీన పంపిణీ చేయవలసిన పించన్లు నూతన సంవత్సరం ద ృష్ట్యా అవ్వాతాతలకు డిసెంబర్ 31వ తేదీన ఎన్టీఆర్ భరోసా పించన్లు పథకం ద్వారా పించనుదారులకు పించన్లు పంపిణి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యించినట్లు వివరించారు. జిల్లాలో పెన్షన్ లబ్దిదారులందరూ ఈ విషయాన్ని గమనించవలసినదిగా ఆయనూ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఓపికగా వింటూ... బాధితులకు భరోసా అందిస్తూ..



శ్రీకాకుళం, డిసెంబర్ 27 : కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం నాడు తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం 3 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం రాత్రి 9కి పైగా సాగింది. ఇచ్చాపురం మొదలుకుని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు తమ సమస్యలను చెప్పుకున్నారు. ఉపాధి, ఫించన్లు, అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వినతులు వెల్లువగా తరలివచ్చాయి. సుమారు 500 పైగా వినతులు రాగా.. ఓపికగా ప్రతీ వినతినీ అందుకున్న రామ్మోహన్ నాయుడు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించి పరిష్కరించారు. వికలాంగులు, మహిళలు, వ ృద్ధులకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని రామ్మోహన్ నాయుడు నిర్వహించారు.

## ఇందిరా భవన్‌లో సిడబ్ల్యుసి సమావేశం
## శశిథరూర్‌తో సహా పలువురు హాజరు



న్యూఢిల్లీ : శనివారం ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశం జరగనుంది. ఈ సమావేశం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరగనుంది. ఈ సమావేశానికి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సిఎం సిద్ధరామయ్యతో పాటు పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. అలాగే పార్టీతో విభేదాలున్నట్లు బహిరంగంగా వ్యక్తపరుస్తున్న ఆ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, యుపిఎ-1 హయాంలో తెచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఇటీవల కేంద్రం విబి-జి రామ్ జిగా మార్చింది. దీనిపై నేడు జరుగుతున్న సిడబ్ల్యుసి సమావేశంలో కాంగ్రెస్ నేతలు చర్చించనున్నారు. విబి జి రామ్‌జికి వ్యతిరేకంగా పార్టీ తీసుకునే కార్యాచరణపై నేడు చర్చించే అవకాశం ఉంది. అలాగే వచ్చే ఏడాదిలో అస్సాం, కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుసరించే వ్యూహాలపైనా నేడు చర్చ జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

## అభివృద్ధిని చూసి జగన్ ఓర్వలేక పోతున్నారు..
## అవగాహన రాహిత్యంతో కామెంట్లు..!



**అమరావతి,:** వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై మరోసారి మండిపడ్డారు సత్యకుమార్.. భారతీయ వైజ్ఞానిక సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్. కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య విజ్ఞాన కార్యక్రమాలపై, యోగాభ్యాసం అభివృద్ధిపై అనేక ప్రయోజనాలను తెలియజేశారు. మెడికల్, ఆరోగ్య పరంగా రాష్ట్రం ఎదుగడపై, ప్రజల ఆరోగ్య సదుపాయాల గురించిన అంశాలు ప్రధానంగా చర్చ జరిగాయి. ర్ణాలో ఓ సందర్భంగా మంత్రి హెల్త్ మినిస్టర్ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మంత్రుల ప్రకారం, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచడంలో యోగా వంటి కార్యక్రమాలు సహాయకరంగా ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో యోగా కార్యక్రమాల విజయవంతమైన రోల్‌అవుట్ గత కొన్ని సంవత్సరాలలో కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు గుర్తింపు అని వ్యాఖ్యానించారు. రెండు కోట్లు మందికి పైగా వ్యక్తులు యోగాలో పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంలో మంత్రి కొంతమంది రాజకీయ నాయకులు యోగా అంశంపై వ్యాఖ్యానాలు చేసిన తీర్మానాలను టార్గెట్ గా విమర్శించారు. అవగాహన సమస్యతో సంబంధించి ఆయన అర్థాత్మకంగా మాట్లాడడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమావేశంలో మంత్రి ఆరోగ్య రంగ అభివృద్ధి గురించి కూడా స్పష్టత ఇచ్చారు. రాష్ట్రంలో మెడికల్ విద్య, ఆరోగ్య సదుపాయాల విస్తరణలో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నదని తెలిపారు. అన్ని మొదటి దశలో ఉన్న మెడికల్ కాలేజీలను పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి చెప్పారు. వైద్య రంగ అభివృద్ధికి శాస్త్రీయంగా, సమగ్రంగా చర్యలు తీసుకుంటున్నామని కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య భారత్ వ్యాప్తంగా అనుసంధాన కార్యక్రమాలు విద్య, ఆరోగ్య వృద్ధికి సహకరిస్తున్నాయని హైలైట్ చేస్తూ ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్య, విద్య, మరియు జీవన ప్రమాణాలను మెరుగుపర్చేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తాము నమ్ముతున్నదని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు సత్యకుమార్.. రాష్టం అభివృద్ధి చెందుతుంటే జగన్ ఓర్వలేక పోతున్నాడన్న ఆయన.. జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు అవగాహన రాహిత్యం అన్నారు.. మానసిక ఇబ్బందులతో బాధపడుతున్న వ్యక్తులను సమాజంలో దూరంగా పెట్టాలని సూచించారు.. ప్రజలు అన్ని గమనిస్తున్నారు.. జగన్.. పగటి కలలు కంటున్నాడు.. 2.0 కాదు జగన్ వేసుకున్న ప్యాంటును కూడా ప్రజలు ఊడదీస్తారు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు మంత్రి సత్యకుమార్ యాదవ్.. జగన్ ఐదు సంవత్సరాల్లో నిర్మించలేని.. అన్ని మెడికల్ కాలేజీలు పూర్తి చేస్తాం.. బెదిరింపుల కారంగానే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని పేర్కొన్నారు.. కోటి సంతకాలు ఎవరు పెట్టారో అర్థం కాలేదు.. వైసీపీ నాయకులు తప్ప అని ఎద్దేవా చేశారు.. వైసీపీ పెంచుతున్న ఆత్మలు బూతాత్మలు కోటి సంతకాలు పెట్టారా..? జగన్ సమాధానం చెప్పాలి అంటూ ఫైర్ అయ్యారు మంత్రి సత్యకుమార్ యాదవ్..

## జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై
## సీఎం చంద్రబాబు సమీక్ష..



**అమరావతి,: జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల పునర్విభజన అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గత నెల నవంబర్ 27న రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై ప్రాథమిక నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.. ఈ నోటిఫికేషన్‌పై నెల రోజులపాటు అభ్యంతరాలను స్వీకరించిన ప్రభుత్వం, నిర్దేశించిన గడువును నేటితో ముగించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు అందినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజాభిప్రాయం, పరిపాలనా సౌలభ్యం ఆధారంగా తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సీఎం తెలిపారు. అభ్యంతరాల పరిశీలన, మార్పులు-చేర్పుల ప్రక్రియ పూర్తయ్యాక డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. పునర్విభజన ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రజలకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో కొత్త మండలాల ఏర్పాటు, మరికొన్నిచోట్ల విలీనం, రెవెన్యూ డివిజన్ల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాలు కూడా సమీక్షలో చర్చకు వచ్చినట్లు సమాచారం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.**

## ఖర్చు తక్కువైతేనే విదేశీ విద్య!

**విద్యార్థుల నిర్ణయాలపై ప్రభావం చూపుతున్న ప్రపంచ ఆర్థిక పరిణామాలు, వీసా నిబంధనలు**
**విదేశీ వర్సిటీల ర్యాంకులకన్నా తక్కువ చదువు ఖర్చులతో అధిక నైపుణ్యానికే ప్రాధాన్యం**
**యూఎస్, యూకేకు బదులు ట్యూషన్ ఫీజురహిత జర్మనీ వంటి దేశాల్లో చదివేందుకు ఆసక్తి**
**లీప్ స్కాలర్ తాజా నివేదికలో వెల్లడి**

'విదేశాల్లోని పేరొందిన యూనివర్సిటీల్లో చదువుకోవాలి. కోర్సు పూర్తి కాగానే మంచి జీతంతో ఉద్యోగం సంపాదించాలి'అన్నది భారతీయ విద్యార్థుల కల. కానీ ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిణామాలు, వీసా విధానాలు ఎప్పటికప్పుడు మారుతున్న నేపథ్యంలో యూనివర్సిటీల ర్యాంకుల బదులుగా తక్కువగా ఉండే విదేశీ చదువు ఖర్చులు, ఉద్యోగ అవకాశాలు, చేసిన ఖర్చుకు వచ్చే రాబడి వంటి అంశాలు విద్యార్థుల 'విదేశీ విద్య'నిర్ణయాలను అత్యంత ప్రభావితం చేస్తున్నాయి.

### మార్కెట్ విలువ ఆధారంగా లెక్కలు..

మంచి జరుగుతుందని వేచి చూసే ధోరణి గతం. ఈ విధానం నుంచి విద్యార్థులు బయటకు వచ్చారు. చేయబోయే కోర్సు లేదా డిగ్రీ ఉత్తమమైనదా కాదా అని బేరీజు వేసుకొనే రోజులు వచ్చాయి. ప్రపంచ పోటీ నేపథ్యంలో ప్రతి డిగ్రీకి మార్కెట్ విలువ ఉందా అని లెక్కలు వేసుకుంటున్నారు. విదేశాల్లో చదువుకోవాలనుకునే అభ్యర్థులకు సహాయం, సమాచారం అందిస్తున్న లీప్ స్కాలర్ అనే కంపెనీ 2020%-%2025 మధ్య 30 లక్షల మందికిపైగా భారతీయ విద్యార్థులు, వృత్తి నిపుణుల దరఖాస్తులు, పరస్పర సంప్రదింపుల ఆధారంగా రూపొందించిన నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది.

### తక్కువ వ్యయంతో..

'విదేశాల్లో చదువుకోవడానికి వెళ్లగలనా'అనే సందేహం స్థానంలో 'ఈ డిగ్రీ నాకు నిజంగా ఏమి ఇస్తుంది'అని విద్యార్థులు ప్రస్తుతం ప్రశ్నించుకుంటున్నారు. యూఏఈలో చదువుకోవడానికి పెరిగిన 55 రెట్ల ఆసక్తి మొదలు.. ట్యూషన్ ఫీజురహిత జర్మనీలో అడుగుపెట్టాలన్న కుతూహలం వరకు.. భారతీయ విద్యార్థులు తక్కువ వ్యయంతో అధిక నైపుణ్యాన్ని అందించే దేశాల కోసం ప్రపంచ పటాన్ని పరిశీలిస్తున్నారు. మరోవైపు వృత్తి నిపుణులు నైపుణ్యాన్ని పెంచుకోవాలన్న డిమాండ్ కారణంగా ఆర్టిఫీయల్ ఇంటెలిజెన్స్‌లో



(ఏఐ) మాస్టర్స్ చేయాలనుకుంటున్న వారి సంఖ్య ఏకంగా 186% పెరిగింది.

### తిరిగి ఏం లభిస్తుంది?

చదువుకు నిధులు సమకూర్చుకోవడం నుంచి కెరీర్‌కు ఆర్థిక సాయం చేసుకోవడం వైపు విద్యార్థుల ఆలోచనలు మళ్లుతున్నాయి. స్పష్టమైన కెరీర్ మార్గాలు, ప్రపంచంలో ఎక్కడైనా బతకగలిగేలా ఉపాధి, దీర్ఘకాలిక నివాస స్థిరత్వానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. పెరుగుతున్న ప్రపంచ ద్రవ్యోల్బణం నేపథ్యంలో 2025-26లో ఆశావహులు విద్యను వ్యూహాత్మక పెట్టుబడిగా పరిగణిస్తున్నారు. ఒక నిర్దిష్ట డిగ్రీ వారి దీర్ఘకాలిక ఆదాయ సామర్థ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో లెక్కించడానికి అభ్యాసంపై రాబడిని (రిటర్న్ ఆన్ లెర్నింగ్) కొలుస్తున్నారు. రాబోయే రోజుల్లో కాలేజీల్లో ప్రవేశాలు కేవలం డిగ్రీ గురించి కాదు.. ప్రపంచ జాబ్ మార్కెట్లో స్థానం సంపాదించడం కోసం అని స్పష్టం అవుతోంది.

### రూట్ మారింది..

సంప్రదాయ కేంద్రాలకు అతీతంగా విద్యార్థులు ఎంచుకుంటున్న దేశాలు మారుతున్నాయి. సంప్రదాయ కేంద్రాలైన యూఎస్, యూకే, కెనడా,ఆస్ట్రేలియాలో అధిక ఖర్చులు, మారుతున్న వీసా నిబంధనలు విద్యార్థులప్రాథమ్యాలను మార్చాయి. వారసత్వ ప్రతిష్ట కంటే దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికిగాను యూఏఈకి 5,400%, న్యూజిలాండ్ 2,900%, జర్మనీకి 377% దరఖాస్తులు పెరగడం ఇందుకు నిదర్శనం.

### కెరీర్ పురోగతికే పట్టం..

85% మంది అభ్యర్థులు విద్యార్హతల కంటే చదువు తర్వాత కెరీర్ పురోగతికే ప్రాధాన్యం ఇస్తున్నారు. 68% మంది విద్యార్థులు 'అందుబాటులో వ్యయాలు'అత్యంత ప్రాధాన్యంగా పేర్కొంటున్నారు. విదేశాల్లో విద్యనభ్యసించాలనుకున్న అభ్యర్థుల్లో 65.5% మంది 18-25 ఏళ్ల వయస్కులు. 26 ఏళ్లకుపైగా ఉన్నవారి వాటా 34.5%. కెరీర్ పురోగతికై ప్రత్యేక డిగ్రీలను వృత్తి నిపుణులు కోరుకుంటున్నారు. విద్యార్థుల్లో పురుషులు 58%, మహిళలు 42% ఉన్నారు. అభ్యర్థుల్లో మాస్టర్స్ ప్రోగ్రామ్స్ 54.7%, అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు కోరుకునేవారు 23.7% ఉన్నారు. దరఖాస్తుల్లో 6.3% పీహెచ్‌డీ కోసం అభ్యర్థించినవే. వీటి సంఖ్య ఏడాదిలో 60% పెరిగింది.

### ఏఐపై పట్టు సాధించేందుకు..

ఏఐ కోర్సుల్లో ప్రత్యేక మాస్టర్స్ ప్రవేశాలు 2023తో పోలిస్తే 2024లో దాదాపు 3 రెట్లు పెరిగాయి. ఈ విద్యార్థులలో 49.9% మంది పూర్తిగా రంగాలను మార్చడం కంటే మార్కెటింగ్ అనలిటిక్స్, ఫైనాన్స్ వంటి వారి ప్రస్తుత రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏఐ కోర్సులు చేద్దామనుకుంటున్న ఆశావహుల్లో దాదాపు 36% మంది ఇప్పటికే వృత్తి నిపుణులు. సాంకేతిక నైపుణ్యం పెంచుకోవడం వృత్తిపరంగా అవసరమని వారు రుజువు చేస్తున్నారు.

## మన బ్రాండ్.. స్విచ్ ఆఫ్!

**భారత స్మార్ట్‌ఫోన్ల మార్కెట్లో విదేశీ కంపెనీలదే హవా**
**చైనా దెబ్బకు కనుమరుగైన ఇండియన్ బ్రాండ్స్**
**ప్రపంచంలోనేరెండో అతిపెద్దవిపణిలోవిభిన్నపరిస్థితులు**

స్పెషల్ డెస్క్ : మొబైల్ ఫోన్ల తయారీలో చైనా తర్వాతి స్థానం భారత్‌దే. యూఎస్, యూఏఈ, నెదర్లాండ్స్, యూకే, ఆస్ట్రియా, ఇటలీ వంటి దేశాలకు మేడ్ ఇన్ ఇండియా ట్యాగ్‌తో ఐఫోన్లు ఎగుమతి అవుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ల విక్రయాల్లో భారత్ రెండవ స్థానంలో ఉంది. ఏటా 15 కోట్లకుపైగా స్మార్ట్‌ఫోన్లు వినియోగదారుల చేతుల్లోకి వెళ్తున్నాయి. ఈ స్థాయిలో అమ్మకాలు జరుగుతున్నా ఇండియన్ బ్రాండ్స్ కనిపించకపోవడం గమనార్హం.

### మైక్రోమ్యాక్స్ వంటి దేశీ బ్రాండ్స్ వచ్చినా..

భారత మొబైల్ ఫోన్ల విపణిలో 2010కి ముందు వరకు నోకియా (ఫిన్లాండ్), మోటరోలా (యూఎస్), ఎరిక్సన్ (స్వీడన్), సీమెన్స్ (జర్మనీ), సామ్‌సంగ్ (దక్షిణ కొరియా), సోనీ ఎరిక్సన్ (జపాన్/స్వీడన్), బ్లాక్‌బెర్రీ (కెనడా), ఎల్‌జీ (దక్షిణ కొరియా) కంపెనీలు రాజ్యమేలాయి. 2003లో చెన్నైకి చెందిన వీకే మునోత్‌తోపాటు పలు కంపెనీలు ఎంట్రీ ఇచ్చినప్పటికీ పెద్దగా రాణించలేదు. కానీ 2008లో మైక్రోమ్యాక్స్ రాకతో భారతీయ చవక హ్యాండ్‌సెట్స్ యుద్ధం మొదలైంది. క్రమంగా కార్బన్, లావా, సెల్‌కాన్, ఇంటెక్స్ వంటి దేశీ బ్రాండ్ల రాకతో 2010-12 మధ్య మొబైల్ ఫోన్ల కంపెనీల మధ్య పోటీ తారస్థాయికి చేరింది. దేశీయ మొబైల్ కంపెనీల దెబ్బకు ఒక దశలో నోకియా, సామ్‌సంగ్ మార్కెట్ వాటా తగ్గింది.

### ఏకంగా 230 బ్రాండ్స్..

భారత మొబైల్స్ రంగంలో ఒకానొక దశలో 50%పైగా వాటాను దేశీయ కంపెనీలు చేజిక్కించుకున్నాయంటే అతిశయోక్తి కాదు. 230 దాకా భారతీయ బ్రాండ్స్ అమ్మకాలు సాగించాయి. ఫీచర్ ఫోన్లతోపాటు స్మార్ట్‌ఫోన్స్, ట్యాబ్లెట్ పీసీలు, టీవీల తయారీలోకి సైతం ప్రవేశించాయి. 2010లో చైనా కంపెనీ హువావే భారత్‌లో అడుగుపెట్టగా షావోమీ, వివో, ఒప్పో ప్రవేశంతో 2014 నుంచి అసలైన యుద్ధం మొదలైంది. చైనా బ్రాండ్ల ముందు మన కంపెనీలు నిలవలేకపోయాయి. కొన్ని భారతీయ కంపెనీలు ఇప్పుడు ఫీచర్ ఫోన్లతో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నా స్మార్ట్‌ఫోన్ల విభాగం పోటీలో మాత్రం విదేశీ కంపెనీల దరిదాపుల్లో కూడా లేవు.




### ఎలా సాధ్యమైందంటే..

చవక ధరలో విక్రయించాలన్న లక్ష్యంతో ప్రవేశించిన దేశీయ బ్రాండ్స్ రిటైలర్ల మార్జిన్లపై దృష్టిపెట్టలేదనేది మార్కెట్ వర్గాల మాట. పైగా రూ. 10 వేలలోపు ధరల విభాగంలోనే ఇవి ప్రధానంగా దృష్టిపెట్టాయి. ఇక్కడే చైనా కంపెనీలు చక్రం తిప్పాయి. అధిక ఫీచర్లు, నాణ్యతకుతోడు రిటైలర్లకు అధిక లాభాలను అందించాయి. పైగా సొంత పరిశోధన, అభివృద్ధి విభాగాలతోపాటు స్మార్ట్‌ఫోన్ల తయారీ సైతం వాటి చేతుల్లోనే ఉండటంతో ధరలను శాసించాయి. విక్రయానంతర సేవలను చిన్న పట్టణాలకూ విస్తరించాయి. క్రమంగా చైనా బ్రాండ్లు భారతీయ మార్కెట్‌ను కైవసం చేసుకున్నాయి. ప్రస్తుతం మార్కెట్ పరిమాణం పరంగా దాదాపు 70% వాటా చైనా కంపెనీలదే. ప్రభుత్వం చొరవ తీసుకుంటే తప్ప ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశీయ బ్రాండ్లకు అవకాశమే లేదన్నది నిపుణుల మాట.

### ఇదీ భారత మార్కెట్..

2025 జూలై-సెప్టెంబర్ మధ్య 4.8 కోట్లస్మార్ట్‌ఫోను అమ్ముడయ్యాయి. టాప్-10లోని సామ్‌సంగ్, యాపిల్, మోటరోలా మినహా మిగిలినవన్నీ చైనావే. మన దేశంలో అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్‌సగటు ధర రూ. 26,400పైమాటే. రూ.72 వేలు, ఆపై ఖరీదు చేసేమోడళ్ల అమ్మకాలు ఏడాదిలో53 శాతం పెరిగాయి. విక్రయాల్లో ఆఫ్‌లైన్ వాటా48.3 నుంచి 56.4 శాతానికిదూసుకెళ్లగా ఆన్‌లైన్ విభాగం 51.7నుంచి 43.6 శాతానికి తగ్గింది. ఈ ఏడాది స్మార్ట్‌ఫోన్ మార్కెట్ రూ. 4.34 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా.

## మళ్లీ కాటేసిన ఉగ్రవాదం

ప్రశాంతంగా ఉన్నంతకాలమూ అంతా సవ్యంగా ఉందనుకోవటమే తప్ప ఉగ్రవాదం తీవ్రత ఎక్కడా తగ్గలేదని గత ఆదివారం ఆస్ట్రేలియాలోని సిడ్నీ బోండీ బీచ్‌లో చోటు చేసుకున్న ఉదంతం తెలియజేస్తోంది. హన్నూక సంబరాల్లో మునిగిన యూదు సమూహంపై తండ్రీకొడుకులిద్దరు తుపాకులతో దాడి చేసి 15 మందిని కాల్చిచంపటం, 40 మందిని గాయపర్చటం గమనిస్తే నిరంతర అప్రమత్తత ఎంత అవసరమో అర్థమవుతుంది. ప్రతిచోటా భద్రత కల్పించటం ప్రభుత్వాలకు సాధ్యం కాకపోవచ్చు. అందుకే వర్తమాన పరిస్థితుల్లో ఎవరికి వారు తమ చుట్టుపక్కల ఏం జరుగుతున్నదో అనునిత్యం గమనించుకోవడం తప్పనిసరి. తుపాకీ చట్టాలు ఎంతో కఠినంగా ఉండే ఆస్ట్రేలియాలో ఈ మాదిరి ఘటన జరిగి మూడు దశాబ్దాలవుతోంది. 1996లో పోర్ట్ ఆర్తర్‌లో ఒక దుండగుడు జరిపిన కాల్పుల్లో 35 మంది మరణించారు. గత రెండేళ్లలో యూదులకు వ్యతిరేకంగా దాదాపు 2,000 ఘటనలు జరిగినట్టు పోలీసు నివేదికలు చెబుతున్నాయి. ప్రస్తుత ఉదంతం కూడా దానికి కొనసాగింపే! ఇలాంటి నేపథ్యంలో నిఘా మరింత పకడ్బందీగా ఉంటే బాగుండేది. ఉన్మాదులు హఠాత్తుగా ఎక్కడైనా దాడులకు తెగబడొచ్చని ఇది రుజువుచేస్తోంది. ఆస్ట్రేలియా భిన్న జాతుల నిలయం. చాలా దేశాలతో పోలిస్తే అది స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు పెట్టింది పేరు. దేశ జనాభాలో యూదుల శాతం 0.4 శాతం. అంకెల్లో చెప్పు కోవాలంటే అది 1,17,000. అందులో చాలా కుటుంబాలు నాజీ జర్మనీలో హిట్లర్ ఉన్మాదాన్ని అధిగమించి అదృష్టవశాత్తూ బతికి బయటపడినవారివే. ఇజ్రాయెల్ పాల కులు గాజాపై రెండేళ్లపాటు ఎడతెగకుండా సాగించిన హంతకదాడుల్లో వేలాదిమంది మృత్యువాత పడ్డారు. ఇప్పటికీ ఆ దాడులు ఆగింది లేదు. దాన్ని ప్రపంచ దేశాల ప్రజలంతా నిరసించారు. అందులో యూదులు కూడా ఉన్నారు. ఆస్ట్రేలియా సైతం తీవ్రంగా ఖండించింది. అంతేకాదు, మొన్న ఆగస్టులో పాలస్తీనాను గుర్తించింది. ఆస్ట్రేలియాలో ఉంటున్న యూదులంతా ఇజ్రాయెల్ దుండగాన్ని సమర్థించారని కూడా చెప్పలేం. ఉగ్రవాద సంస్థ హమాస్ సాగించిన హత్యాకాండకు ఇజ్రాయెల్ ప్రతీకారం తీర్చుకోవటం సబబేనని భావించేవారు ఉంటే ఉండొచ్చు. అలాంటి వారిని సైతం ఒప్పించేలా, మార్చ గలిగేలా ఉద్యమాలు నిర్మించాలి తప్ప సంబంధం లేని అమాయక పౌరుల్ని చంపి ఇలాంటి ఉన్మాదులు



ఏం సాధిస్తారు? ఇప్పుడు దాడికి పాల్పడిన తండ్రీకొడుకులకు గాజా ఉదంతం సాకు మాత్రమే. హైదరాబాద్ పాతబస్తీ నుంచి 27 ఏళ్ల క్రితం సాజిద్ అక్రం వలసపోగా, ఆరేళ్లక్రితమే అతని కుమారుడు నవీద్ ఫిలిప్పీన్స్‌లోని ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్(ఐఎస్)తో సంబంధాలు పెట్టుకున్నాడని, అప్పటినుంచి వారిద్దరికీ ఉన్మాదం తలకెక్కిందని అంటు న్నారు. గత నెలలో వారిద్దరూ ఫిలిప్పీన్స్ వెళ్లి సైనిక శిక్షణ తీసుకున్నారని పోలీసుల కథనం. ఆర్నెల్లక్రితం కొడుకుపై అనుమానం వచ్చి నిఘా సంస్థ అధికారులు ప్రశ్నించా రట కూడా! కొడుకు పేరుతో రిజిస్టరైన వాహనంలో పేలుడు పదార్థాలు, ఐఎస్ పతా కాలు ఉన్నట్టు పోలీసు సోదాలో బయటపడింది. ఉదంతం జరిగిన రోజే తండ్రిని పోలీసు బలగం కాల్చిచంపగా, కొడుకు సాజిద్‌ను సమీపంలోనే ఉన్న చిరువ్యాపారి అహ్మద్ అల్-అహ్మద్ చాకచక్యంగా పట్టుకోగలిగాడు. మృత్యువుకు ఎదురొడ్డి అతను చేసిన సాహస కార్యం వల్ల అనేకమంది ప్రాణాలు నిలబడ్డాయి. కానీ అహ్మద్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఉదంతంపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ విచిత్రంగా స్పందించారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ విధానాలు యూదు వ్యతిరేకతను ప్రోత్సహించే విగా ఉన్నందువల్లే ఈ ఉదంతం జరిగిందని వ్యాఖ్యానించారు. పాలస్తీనా రాజ్యం ఏర్ప డాలని కాంక్షించటం యూదు వ్యతిరేక చర్య ఎలా అవుతుందో నెతన్యాహూకే తెలియాలి. హమాస్ ఉగ్రవాదులు 2023 అక్టోబర్‌లో ఇజ్రాయెల్ భూభాగంలోకి చొరబడి 1,195 మంది ఆ దేశ పౌరుల్ని, విదేశీయులు కొందరిని చంపేశారు. 251మందిని బందీలుగా తీసుకెళ్లారు. ఆ విషయంలో ప్రభుత్వ భద్రతా వైఫల్యాన్ని కప్పిపుచ్చటానికి నెతన్యాహూ గాజాపై విరుచుకుపడ్డారు. ఇప్పుడాయన ఆల్బనీస్‌ను తప్పుపట్టేందుకు సిద్ధపడ్డారు! ఏదేమైనా ఆస్ట్రేలియా ఉదంతం ప్రపంచ దేశాల కళ్లు తెరిపించాలి. అత్యంత అప్రమత్తంగా ఉండకపోతే ఉగ్రవాద భూతం ఎక్కడైనా విరుచుకుపడొచ్చని తెలుసుకోవాలి.

# 2025లో అహో 2026లో ఒహో

## భారీ ఇష్యూలతో సందడే సందడి
## టాటా క్యాపిటల్, ఎల్‌జీ ఎల్రక్టానిక్స్
## హెచ్‌డీబీ, ఐసీఐసీఐ ప్రు లిస్టింగ్ జోష్
## ఇకపై రిలయన్స్ జియో, ఎన్ఎస్ఈ
## ఫోన్‌పే, ఫ్లిప్‌కార్ట్, జెప్టో, బోట్,
## ఓయో, హీరో ఫిన్‌కార్ప్ రెడీ




ఈ కేలండర్ ఏడాది(2025) దేశీ స్టాక్ మార్కెట్ చరిత్రలో తొలిసారి ప్రైమరీ మార్కెట్లు లిస్టింగ్‌లతో సెంచరీ కొట్టాయి. మరోపక్క సెకండరీ మార్కెట్లు సైతం సరికొత్త గరిష్టాలను చేరడం ద్వారా చరిత్ర సృష్టించాయి. ఇందుకు ప్రధానంగా రిటైలర్లు, దేశీ ఫండ్స్ కనీవినీ ఎరుగని రీతిలో చేపడుతున్న భారీ పెట్టుబడులు తోడ్పాటునిస్తున్నాయి. దీంతో కొత్త ఏడాది(2026)లోనూ ప్రైమరీ మార్కెట్లు సుప్రసిద్ధ కంపెనీల ఐపీవోలతో కదం తొక్కేందుకు సిద్ధపడుతున్నాయి. వివరాలు చూద్దాం..

సరికొత్త చరిత్రకు తెరతీస్తూ 2025 జనవరి-డిసెంబర్ కాలంలో 103 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వచ్చాయి. తద్వారా ఇంతక్రితం ఎన్నడూలేని విధంగా రూ. 1.75 లక్షల కోట్లు సమకూర్చుకున్నాయి. నిజానికి గతేడాది(2024)లోనూ ప్రైమరీ మార్కెట్లు సందడి చేశాయి. రూ. 27,870 కోట్లు సమీకరించిన హ్యుందాయ్ మోటార్ ఇండియా తదితర ఇష్యూలతో 91 కంపెనీలు రూ. 1,59,784 కోట్లు అందుకున్నాయి. ప్రైమ్ డేటాబేస్ వివరాల ప్రకారం ఈ రికార్డును టాటా క్యాపిటల్, హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎల్‌జీ ఎల్రక్టానిక్స్, ఐసీఐసీఐ ప్రు ఏఎంసీ తదితరాల లిస్టింగ్‌తో 2025 అధిగమించింది. అయితే స్టాక్ ఎక్స్ఛేంజీ దిగ్గజం ఎన్ఎస్ఈ, డిజిటల్ సేవల దిగ్గజం రిలయన్స్ జియోసహా.. ఫ్లిప్‌కార్ట్, ఫోన్‌పే, జెప్టో, ఓయో, బోట్, ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ తదితరాలు ఐపీవోకు క్యూ కట్టడం ద్వారా 2026లోనూ ప్రైమరీ మార్కెట్లు దుమ్మురేపే వీలున్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### 84 కంపెనీలకు సెబీ సై

ఈ ఏడాదిలో మార్కెట్ చరిత్రలోనే తొలిసారి సెన్సెక్స్ 86,000, నిఫ్టీ 26,000 పాయింట్ల మైలురాళ్లను అధిగమించాయి. మరోపక్క ఇప్పటివరకూ 103 కంపెనీలు రూ. 1.75 లక్షల కోట్లు సమీకరించి లిస్ట్‌కావడం ద్వారా సరికొత్త రికార్డ్ నెలకొల్పాయి. ఈ బాటలో 2026 కొత్త ఇష్యూలతో మరింత కళకళలాడనుంది. ఇందుకు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఇప్పటికే 84 కంపెనీల ప్రాస్పెక్టస్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సహకరించనుంది. తద్వారా రూ. 1.14 లక్షల కోట్లు సమకూర్చుకునేందుకు తెరలేవనుంది. మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం ఇంతకుమించి మరో 108 కంపెనీలు సెబీ అనుమతి కోసం ఎదురుచూస్తున్నాయి. తద్వారా రూ. 1.46 లక్షల కోట్ల నిధుల సమీకరణపై కన్నేశాయి. వెరసి 190 కంపెనీలు రూ. 2.5 లక్షల కోట్ల పెట్టుబడులు అందుకోవడం ద్వారా స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయ్యేందుకు ఎదురుచూస్తున్నాయి. కొన్నేళ్లుగా విదేశీ ఇన్వెస్టర్లకు మించి దేశీ ఇన్వెస్టర్లు స్టాక్స్‌లో భారీగా ఇన్వెస్ట్ చేస్తుండటం గమనార్హం! దీనికి కార్పొరేట్ పెట్టుబడులు సైతం జత కలుస్తుండటం విశేషమని విశ్లేషకులు తెలియజేశారు. కంపెనీలు విస్తరణ ప్రణాళికలు లేదా వృద్ధి ఆధారిత పెట్టుబడుల ప్రణాళికలు పక్కనపెట్టినప్పుడు ఆదాయ మార్గంగా మ్యూచువల్ ఫండ్ పథకాలలో అధికంగా ఇన్వెస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. వెరసి విదేశీ పెట్టుబడులను దేశీ ఇన్వెస్టర్లు తోసిరాజంటున్నట్లు వివరించారు.

### పెట్టుబడుల విక్రయం

ఐపీవో ద్వారా పలు దిగ్గజాలు నిధుల సమీకరణ చేపడుతుండటం పెట్టుబడుల విక్రయానికి దారి చూపుతోంది. తొలి దశ ఇన్వెస్టర్లు లేదా ప్రమోటర్లు కొంత వాటా విక్రయించడం ద్వారా నిధుల సమీకరణతోపాటు పెట్టుబడులపై లాభాలను ఆర్జిస్తున్నట్లు నిపుణులు తెలియజేశారు. 2025లో లిస్టయిన దిగ్గజాలను తీసుకుంటే.. ఉమ్మడిగా రూ. 1.75 లక్షల కోట్లు సమీకరించాయి. వీటిలో కొత్తగా ఈక్విటీ జారీని పక్కనపెడితే ప్రమోటర్లు లేదా ముందస్తు ఇన్వెస్టర్లు రూ. 1.1 లక్షల కోట్లను అందుకున్నారు. టాటా క్యాపిటల్ ఐపీవోలో టాటా మోటార్స్(రూ. 15,512 కోట్లు), హెచ్‌డీబీ ఫైనాన్షియల్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్(రూ. 12,500 కోట్లు) భారీగా నిధులు సమకూర్చుకున్నాయి. ఇక ఐసీఐసీఐ ప్రు ఏఎంసీ ద్వారా యూకే భాగస్వామ్య సంస్థ రూ. 10,603 కోట్లు సమకూర్చుకుంది. ఈ బాటలో ఎల్‌జీ ఎల్రక్టానిక్స్(రూ. 11,607 కోట్లు), కేఎస్‌హెచ్ ఇంటర్నేషనల్(రూ. 290 కోట్లు)తో పాటు 2024లో స్విగ్గీ(రూ. 6,828 కోట్లు) అందుకోవడం ప్రస్తావించదగ్గ అంశం!


# ప్రాంతీయ భాషలే ప్లస్

## ఏఐతో హైరింగ్ స్పీడ్ అప్
## స్టార్టప్‌ల కొత్త బాట
## సేల్స్, కస్టమర్ సర్వీస్ తదితర విభాగాల్లో రిక్రూట్‌మెంట్
## 40 శాతం వరకు సమయం ఆదా

రోజువారీ ఉద్యోగ విధుల్లో భాగంగా కస్టమర్లతో మాట్లాడాల్సిన ఫ్రంట్‌లైన్ ఉద్యోగులను తీసుకునేందుకు అంకుర సంస్థలు కొత్త పంథాను ఎంచుకుంటున్నాయి. ప్రాథమికంగా దరఖాస్తులను మదింపు చేయడంలాంటి పనుల కోసం ప్రాంతీయ భాషల్లోని కృత్రిమ మేధ (ఏఐ) సాధనాలను విస్తృతంగా ఉపయోగించుకుంటున్నాయి. ఈ టూల్స్ వినియోగంతో నియామకాలకు పట్టే సమయం దాదాపు 40% వరకు ఆదా అవుతోందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. షెఫ్‌లు, స్టోర్ ఆపరేటర్లలాంటి ఉద్యోగాలకు చాలా మంది దరఖాస్తుదారులు, ఇంగ్లిష్ కన్నా, ప్రాంతీయ భాషల్లోనే మాట్లాడటమే సౌకర్యవంతంగా భావిస్తున్నారనే విషయం గ్రహించిన క్లౌడ్ కిచెన్ ఆపరేటరు క్యూర్‌ఫుడ్స్ ఈ ఏడాది నుంచి నియామకాల ప్రక్రియ కోసం నేటివ్ ల్యాంగ్వేజ్ ఏఐ సాధనాలను ఉపయోగించడం ప్రారంభించింది. ప్రస్తుతం తొలి దశ స్క్రీనింగ్‌ను ఆటోమేటెడ్ వాయిస్‌బాట్స్‌తో నిర్వహిస్తోంది. దీని వల్ల రిక్రూట్‌మెంట్ విభాగం సిబ్బందిపై ఒత్తిడి, అలాగే నియామకాలకు పట్టే సమయం తగ్గుతోందని కంపెనీ పేర్కొంది. తెలుగు, తమిళం, హిందీ తదితర ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యమిచ్చే, ద్వితీయ..తృతీయ శ్రేణి పట్టణాల్లో నివసించే ప్రతిభావంతులైన దరఖాస్తుదార్లనూ పరిగణనలోకి తీసుకునేందుకు వీలవుతోందని తెలిపింది. వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు తోడ్పడుతోందని పేర్కొంది.

### వాహన్ ఏఐ తదితర థర్డ్ పార్టీ ప్లాట్‌ఫాంలు

కొన్ని ఈ-కామర్స్, టెక్ స్టార్టప్‌లలో సిబ్బంది సంఖ్య 70 శాతం పైగా పెరిగే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. చాలా అంకుర సంస్థలు తమ మానవ వనరుల విభాగంలో సిబ్బందిని పెంచుకోవాల్సిన అవసరం లేకుండా, ప్రాంతీయ భాషల్లో హైరింగ్ సొల్యూషన్స్ అందించే థర్డ్ పార్టీ ప్లాట్‌ఫాంల సర్వీసులను వినియోగించుకుంటున్నాయి. దీంతో వాహన్ ఏఐ, బోల్నా ఏఐ, సంవాదిని లాంటి కంపెనీల సేవలకు డిమాండ్ పెరుగుతోంది. స్టార్టప్‌లు చిన్న పట్టణాల్లోని ప్రతిభావంతులను కూడా తీసుకునేందుకు ఈ తరహా హైరింగ్ విధానం ఉపయోగపడుతోందని ఇన్‌స్టాహైర్ వర్గాలు వివరించాయి. దేశీయంగా ఏఐ ప్రొఫెషనల్స్ 23.5 లక్షల మంది పైగా ఉన్నప్పటికీ వివిధ కార్యకలాపాల




నిర్వహణకు తగినంత మంది దొరకడం లేదు. డిమాండ్, సరఫరాకి మధ్య 51% పైగా వ్యత్యాసం ఉంటోంది. దీనితో ఎక్కువగా సంక్లిష్టత ఉండని, పెద్ద స్థాయిలో నిర్వహించాల్సిన ప్రాథమిక స్క్రీనింగ్, రొటీన్‌గా వచ్చే ప్రశ్నలకు సమాధానాలివ్వడం, ఇంటర్వ్యూలను ఫిక్స్ చేయడంలాంటి పనుల కోసం అంకురాలు ఏఐ టూల్స్‌ని ఎంచుకుంటున్నాయి. ప్రాంతీయ భాషల్లోని వాయిస్ బాట్స్ ఏకకాలంలో పెద్ద సంఖ్యలో కాల్స్‌ని హ్యాండిల్ చేయగలుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అప్నాలాంటి జాబ్స్ మార్కెట్‌ప్లేస్ అంకుర సంస్థ అంతర్గతంగా రూపొందించిన ఏఐ కాలింగ్ ఏజెంటును వినియోగిస్తోంది. తొలి దశ స్క్రీనింగ్‌కి దీన్ని ఉపయోగిస్తోంది. రిక్రూటర్లు నిర్దిష్టంగా ప్రశ్నలను తయారు చేసి సిస్టమ్‌లో ఫీడ్ చేస్తారు. ఆ తర్వాత సదరు సిస్టమే, దరఖాస్తుదార్లకు కాల్ చేసి, వారి సమాధానాలను విశ్లేషించుకుని, షార్ట్‌లిస్ట్ చేస్తుంది. దీని వల్ల మాన్యువల్‌గా స్క్రీనింగ్‌కి పట్టే సమయం సగానికి పైగా తగ్గింది. ఈ టూల్‌ని అప్నా తమ క్లయింట్ కంపెనీలకూ ఆఫర్ చేస్తోంది.

### మెరుగ్గా అంచనా వేసేందుకు వీలు ..

అలాగే దేశవ్యాప్తంగా చిన్న, మధ్యతరహా సంస్థలకు (ఎంఎస్ఎంఈ) రుణ సేవలందించే ఫ్లెక్సిలోన్స్ కూడా ఇదే తరహాలో నియామకాలకు ఏఐ టూల్స్‌ని ఉపయోగిస్తోంది. దీనితో ఫ్రంట్‌లైన్ సిబ్బంది నియామకాల ప్రక్రియకు పట్టే సమయం 30-40 శాతం మేర తగ్గిందని కంపెనీ వివరించింది. అభ్యర్థులు తమకు సౌకర్యవంతంగా ఉండే భాషలో మాట్లాడటం వల్ల వారి సామర్థ్యాలను మరింత మెరుగ్గా అంచనా వేసేందుకు వీలవుతోందని తెలిపింది. ఇలాంటి సిస్టమ్స్ ఇచ్చే విశ్లేషణల వల్ల పక్షపాత ధోరణి తగ్గి, అభ్యర్థుల షార్ట్‌లిస్టింగ్ ప్రక్రియ వేగవంతమవుతుందని ఫ్లెక్సిలోన్స్ వివరించింది. ముఖ్యంగా రాతపరమైన ఇంగ్లిష్ నైపుణ్యాల కన్నా స్థానిక భాషల్లో మాట్లాడే నైపుణ్యాలు ఎక్కువగా అవసరమయ్యే సేల్స్, కలెక్షన్ మొదలైన ఉద్యోగాలకు ఇది ఎంతో ఉపయోగకరమని పేర్కొంది.

# కొబ్బరినీళ్లను రోజూ ఉదయం తాగితే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!



మనలో కొబ్బరి నీళ్లను ఇష్టంగా తాగుతూ ఉంటారు. కొబ్బరి నీళ్లు రుచిగా ఉంటాయి. పెద్దలే కాకుండా పిల్లలు కూడా ఈ నీటిని తాగడానికి ఇష్టపడతారు. కాలంతో సంబంధం లేకుండా అన్ని వేళలా మనకు ఈ కొబ్బరి నీళ్లు లభిస్తుంటాయి. అయితే చాలా మంది ఈ నీటిని వేసవికాలంలో మాత్రమే తాగుతూ ఉంటారు. అలాగే అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే కొందరికి ఈ నీరు గుర్తుకు వస్తుంది. కానీ కొబ్బరి నీటిని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ కొబ్బరి నీళ్లను ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చని వారు సూచిస్తున్నారు. పరగడుపున కొబ్బరి నీళ్లను తీసుకోవడం వల్ల మనకు కలిగే లాభాల గురించి వారు వివరిస్తున్నారు.

### డీహైడ్రేషన్ రాకుండా..

కొబ్బరి నీళ్లల్లో ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. చెమట ద్వారా శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ తిరిగి లభిస్తాయి. అంతేకాకుండా ఉదయం పూట కొబ్బరి నీరు ఒక రీఫ్రెష్‌మెంట్ డ్రింక్ లాగా పని చేస్తాయి. నీరసం, అలసట వంటి సమస్యలతో బాధపడే వారు కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో ఉండే సహజ చక్కెరలు, ఎలక్ట్రోలైట్స్ శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అయితే వీటిని తగిన మోతాదులో మాత్రమే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కొబ్బరి నీళ్లల్లో మైక్రోబయాల్ లక్షణాలు ఉంటాయి. ఇవి పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా కొబ్బరి నీటిని తాగడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. ఉబ్బరం, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి.

### బీపీ తగ్గేందుకు..

అధిక రక్తపోటుతో బాధపడే వారు కొబ్బరి నీళ్లను తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనాలను పొందవచ్చు. కొబ్బరినీళ్లల్లో పొటాషియం తగిన మొత్తంలో ఉంటుంది. ఈ నీటిని తరచూ తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. కొబ్బరి నీళ్లల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి త్వరగా వేయకుండా ఉంటుంది. శరీరంలో జీవక్రియ వేగం కూడా పెరుగుతుంది. కనుక బరువు కూడా అదుపులో ఉంటుంది. కొబ్బరి నీరు శరీరంపైఆల్కలైజ్ ప్రభావాన్ని చూపిస్తుంది. శరీరంలో ఆమ్లాలను తగ్గించడంలో, శరీరంలో పిహెచ్ స్థాయిలను తగ్గించడంలో కొబ్బరి నీరు మనకు ఎంతో సహాయపడుతుంది.

### కిడ్నీల ఆరోగ్యానికి..

మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా కొబ్బరి నీరు మనకు ఉపయోగపడుతుంది. మూత్రపిండాల్లో రాళ్లు, మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ లతో బాధపడే వారు కొబ్బరి నీటిని తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ విధంగా కొబ్బరి నీళ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి కొబ్బరి నీటిని తగిన మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అప్పుడే మనం ఆరోగ్య ప్రయోజనాలను పొందే అవకాశాలు ఉంటాయి. లేదంటే నష్టమే జరుగుతుంది.

# రోజూ బ్రేక్‌ఫాస్ట్‌లో క్యారెట్ జ్యూస్‌ను తాగండి.. ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయి..



మనం ఆహారంగా తీసుకునే కూరగాయలల్లో క్యారెట్స్ కూడా ఒకటి. ఇవి నారింజ రంగుతో పాటు తెలుపు, పసుపు, ఊదా, ఎరుపు రంగుల్లో కూడా లభిస్తూ ఉంటాయి. ఇవి తియ్యటి రుచిని కలిగి ఉంటాయి. క్యారెట్స్ ను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో బీటా కెరోటీన్ తో పాటు ఫైబర్, విటమిన్ కె1, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. కొవ్వు, కేలరీలను ఇవి తక్కువగా కలిగి ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. క్యారెట్ లను మనం ఆహారంలో భాగంగా తరచూ తీసుకుంటూ ఉంటాము. క్యారెట్ లను వంటలల్లో వాడడంతో పాటు వీటిని జ్యూస్ గా చేసి ఉదయం పూట అల్పాహారంలో భాగంగా తీసుకోవడం వల్ల కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అల్పాహారంలో భాగంగా క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.క్యారెట్ జ్యూస్

### కంటి సమస్యలకు..

క్యారెట్ లు బీటా కెరోటీన్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఈ బీటా కెరోటీన్ మన శరీరంలోకి ప్రవేశించిన తరువాత ఇది విటమిన్ ఎ మార్చబడుతుంది. విటమిన్ ఎ మన కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడుతుంది. క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల దృష్టి లోపాలు తగ్గుతాయి. క్యారెట్ జ్యూస్ లో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్ సి కూడా ఉంటుంది. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. తద్వారా శరీరం ఇన్ఫెక్షన్ లబారిన పడే అవకాశాలు తగ్గుతాయి. అల్పాహారంలో క్యారెట్ జ్యూస్ ను చేర్చుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. క్యారెట్ లలో పొటాషియం, విటమిన్ కె వంటి పోషకాలు ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. క్యారెట్ జ్యూస్ లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో తోడ్పడతాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మంపై మొటిమలు, మచ్చలు వంటి సమస్యలు కూడా రాకుండా ఉంటాయి.ఆరోగ్యకరమైన రసాలు

### జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..

జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా క్యారెట్ జ్యూస్ మనకు సహాయపడుతుంది. క్యారెట్ జ్యూస్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, మలబద్ధకాన్ని తగ్గించడంలో దోహదపడుతుంది. ఇక క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. కాలేయంలో ఉండే వ్యర్థాలు, విష పదార్థాలు తొలగిపోతాయి. ఉదయం పూట అల్పాహారంలో భాగంగా క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల మెదడు చురుకుగా పని చేస్తుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్ ఇ కూడా ఉంటుంది. ఇవి మెదడు కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. దీంతో మెదడు ఆరోగ్యంతో పాటు అభిజ్ఞా పనితీరు కూడా మెరుగుపడుతుంది. దంతాలు, చిగుళ్ల సమస్యతో బాధపడే వారు క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ జ్యూస్ లో క్యాల్షియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి దంతాలను దృఢంగా చేయడంతో పాటు చిగుళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి.

### బరువు తగ్గేందుకు..

బరువు తగ్గాలనుకునే వారు క్యారెట్ జ్యూస్ ను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దీనిలో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. కనుక బరువు తగ్గాలనుకునే వారు క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చు. ఇక ప్రాణాంతకమైన క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో కూడా క్యారెట్ మనకు దోహదపడుతుంది. క్యారెట్ జ్యూస్ లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్ తో పోరాడి క్యాన్సర్ ముప్పును తగ్గిస్తాయి. ఈ విధంగా క్యారెట్ జ్యూస్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిని నేరుగా తీసుకోవడంతో పాటు ఈ క్యారెట్ లకు పాలకూర, అల్లం, ఆపిల్ వంటి వాటిని కలిపి జ్యూస్ గా చేసి కూడా తీసుకోవచ్చు. ముఖ్యంగా చలికాలంలో ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు.

# ఆడవాళ్లకు మరింత గుడ్డు!

అత్యధిక పోషకాలు ఉండే ఆహారం గుడ్డు. ఇది అందరికీ అందుబాటులో ఉంటుంది. పైగా సమతులాహారం కూడా. అందుకే గుడ్డు అన్ని వయసుల ఆడవారికీ అవసరమైన ఆహారం. అన్ని దశల్లో దీనిని తినాలని వైద్యులు చెబుతున్నారు. మెదడు పని తీరుని, ఎముకల పటుత్వాన్ని, చర్మ సౌందర్యాన్ని, అన్నిరకాల రోగాల నుంచి కాపాడే వ్యాధి నిరోధకతను పెంపొందించే పోషకాలు గుడ్డులో పుష్కలంగా ఉన్నాయి.

కంటికి మేలు తెల్లసొన, పచ్చ సొనలో లూటిన్, జియాంగ్జంతిన్ యాంటి ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రెటీనా ఆరోగ్యంగా ఉండేందుకు, వయసుతో వచ్చే కంటి సమస్యలను నివారించేందుకు ఉపయోగపడతాయి.

పీరియడ్ ప్రాబ్లమ్స్‌కు చెక్ పచ్చ సొనలో కొలిన్, విటమిన్ బి12, ఫోలేట్, ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి. వీటి వల్ల పునరుత్పత్తి అవయవాలు, వాటి ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందులో ఉండే కొవ్వులు హార్మోన్ల సమతుల్యతకు దోహదపడతాయి. పీరియడ్స్ సకాలంలో వచ్చేలా ఈ పోషకాలు మేలు చేస్తాయి.

బలమైన కండరాలు గుడ్డు తింటే కండరాలు బలపడతాయి. బక్కగా ఉన్నవారు రెగ్యులర్‌గా ఎగ్ తీసుకుంటే శారీరక శక్తి పెరుగుతుంది. గాయాలు, పుండ్ల బారినపడ్డవారికి చర్మం, కండ ఏర్పడేందుకు కావాల్సిన ప్రొటీన్లను సమకూరుస్తుంది.



ఎముకలకు పుష్టి గుడ్డులో క్యాల్షియం, ఫాస్పరస్, సెలీనియం లాంటి ఖనిజ లవణాలుంటాయి. ఇవి శరీర జీవ క్రియలు సాధారణంగా ఉండేందుకు ఉపయోగపడతాయి. స్త్రీలలో వయసుతోపాటు ఎముకలు బోలుగా మారతాయి. గుడ్డు తరచుగా తినడం వల్ల ఈ సమస్య రాకుండా ఉంటుంది.

బరువు తగ్గడానికి అధిక బరువుతో ఉన్నవాళ్లు ఉదయం గుడ్డు తినడం వల్ల ఎక్కువ కార్బోహైడ్రేట్లను తప్పించుకోవచ్చు. అందువల్ల శరీరంలోని కొవ్వు తగ్గుతుంది. బాడీ మాస్ ఇండెక్స్ మెరుగవుతుంది.

మానసిక ఆరోగ్యానికి మహిళలు అనేక బాధ్యతలను ఏక కాలంలో నిర్వర్తించాల్సి ఉంటుంది. వీటన్నిటినీ సమన్వయం చేసుకునే సందర్భంలో ఒత్తిడికి గురవ్వడం సహజమే. ఈ ఒత్తిడి వల్ల కలిగే మతి మరుపు, మానసిక అనారోగ్యాలను గుడ్డు తగ్గిస్తుంది. గుడ్డులోని పోషకాల వల్ల ఆరోగ్యంగా ఉంటారు. మెదడు పనితీరు చురుగ్గా ఉంటుంది. పనులను తేలిగ్గా చేసుకోగలిగితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. అందుకే రోజుకో గుడ్డు తీసుకోవడం అలవాటుగా మార్చుకోవడం మంచిది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620